స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 140 | గురువారం, అక్టోబర్ 8, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 140 | THURSDAY, OCTOBAR 8, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


## ట్రూ అప్ చార్జీల భారాన్ని తప్పించుకునేందుకు కుంటి సాకులు

రూ.5,420 కోట్ల విద్యుత్ భారంపై ఎందుకు సమాధానం చెప్పలేదు?

రైతులకు సక్రమంగా కరెంట్ ఇస్తే సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు ఎందుకు?

రాష్ట్ర విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

2లో..





# దద్దరిల్లిన ఢిల్లీ

- వరుసగా రెండో రోజూ ఇండి కూటమి ఎంపీల నిరసన
- సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్
- ఓ హోటల్‌లో భోజనానికి ఎంపీలకు ఖర్గే ఆహ్వానం
- లంచ్ తర్వాత బస్సుల్లో జంతర్‌మంతర్‌వైపు కదిలిన నేతలు
- అడ్డుకున్న పోలీసులు, భారీగా బలగాల మోహరింపు
- బైఠాయించిన రాహుల్‌గాంధీ, ఇతర ఎంపీలు
- రోడ్డుపైనే పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక
- విపక్ష నేతలను ఈడ్చుకెళ్లి, బస్సుల్లో
- తరలించిన పోలీసులు

**న్యూఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో వరుసగా రెండోరోజైన బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు కదం తొక్కాయి. ఇండియా కూటమి ఎంపీలు, నాయకుల నిరసన, బైఠాయింపు, నినాదాలు, పోలీసుల నిర్బంధం, అరెస్టులతో ఢిల్లీ మళ్లీ దద్దరిల్లింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. వారిని, ఇతర నాయకులను పోలీసులు బలవంతంగా బస్సుల్లో తరలించారు. కొన్ని గంటలపాటు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి రాత్రి 8 గంటల సమయంలో విడిచిపెట్టారు. మంగళవారం ఎన్నికల సంఘం కార్యాలయ ముట్టడి యత్నం, అరెస్టుల పర్వం అనంతరం బుధవారం కూడా ఇండియా కూటమి ఆందోళనను కొనసాగించింది. అయితే, ఇది ముందస్తుగా ప్రకటించకుండా ఆకస్మికంగా జరగడం విశేషం. మధ్యాహ్న భోజనానికి సెంట్రల్ ఢిల్లీ జన్‌పథ్‌లోని 'సాగర్ రత్న హోటల్'కు రావాలని ఇండియా కూటమి ఎంపీలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆహ్వానించారు. లంచ్ మీటింగ్ అనుకొని మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయానికి ఎంపీలు భారీసంఖ్యలో హోటల్ వద్దకు చేరుకున్నారు. తొలుత దీని గురించి తెలియని పోలీసులు.. ఎంపీల చేరికతో అప్రమత్తమయ్యారు. పెద్దఎత్తున బలగాలు హోటల్ వద్దకు చేరుకున్నాయి. ఎంపీలు భోజనం చేసి హోటల్ నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయంలో బయటకు రావటం ప్రారంభించారు. ఈలోపే అక్కడికి మూడు బస్సులు వచ్చాయి. రాహుల్, ప్రియాంక సహా ఎంపీలు అందరూ వచ్చి ఆ బస్సుల్లో ఎక్కారు. అక్కడి నుంచి జంతర్ మంతర్ దిశగా బస్సులు బయల్దేరాయి. అక్కడికి వెళ్లి నిరసన తెలపాలన్నది ఎంపీల వ్యూహం. కాంగ్రెస్ నేతలు అమరీందర్‌సింగ్, ఇమ్రాన్ మసూద్, దీపేందర్ హుడా, బీవీ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నేతలు బస్సులపై ఎక్కి త్రివర్ణ పతాకాలను ప్రదర్శించారు. బస్సులను ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవటం మిగతా 2లో..

## దసరాకు 7వేల ప్రత్యేక బస్సులు

- రాష్ట్రవ్యాప్తంగా నడపనున్న టీజీఎస్ఆర్టీసీ
- అత్యధికంగా కరీంనగర్ జోన్ నుంచి 3,533 బస్సులు
- స్పెషల్ బస్సుల్లో అదనపు చార్జీ
- మహిళా ప్రయాణికులకు 'మహాలక్ష్మి' పథకం వర్తింపు



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** దసరా పండుగ నేపథ్యంలో ప్రయాణికుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 7వేల ప్రత్యేక బస్సులను నడపనుంది. అత్యధికంగా కరీంనగర్ జోన్ నుంచి 3,533 బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ యాజమాన్యం పేర్కొంది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 బస్సులు నడపనున్నట్లు తెలిపింది. రీజియన్ల వారీగా.. ఆదిలాబాద్ రీజియన్ నుంచి 431 ప్రత్యేక బస్సులు, నిజామాబాద్ రీజియన్ నుంచి 719 బస్సులు, కరీంనగర్ రీజియన్ నుంచి 1175, వరంగల్ రీజియన్ నుంచి 530, ఖమ్మం రీజియన్ నుంచి 678, మహబూబ్‌నగర్ రీజియన్ నుంచి 645, మెదక్ రీజియన్ నుంచి 255, నల్లగొండ రీజియన్ నుంచి 815, రంగారెడ్డి రీజియన్ నుంచి 440 బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ యాజమాన్య వివరించింది. ప్రధానంగా ఈ నెల 9, 10, 16, 17వ తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా మిగతా 2లో..

## ఓటు హక్కును కాపాడుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ఎంపీల అరెస్టులకు నిరసన
- హుస్నాబాద్‌లో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ భారీ ఆందోళన
- ఎన్నికల సంఘం తీరుపై ప్రశ్నలు..
- సీఈసీ రాజీనామాకు మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్




**హైదరాబాద్, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):** రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ఎంపీల అరెస్టులను నిరసిస్తూ హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ఆందోళన నిర్వహించారు. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైఠాయించి నిరసన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సాక్షిగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, మిగతా 2లో..

## పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం

- డీ.ఈ. షా ఇండియా 30వ వార్షికోత్సవం
- హైదరాబాద్‌లో కొత్త కార్యాలయ ప్రకటన
- వేడుకల్లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు
- సంస్థకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వం



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** డీ.ఈ. షా ఇండియా సంస్థ 30వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని సంస్థ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. వేడుకల్లో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు, ప్రపంచ స్థాయి సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, తమ కార్యకలాపాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోందని తెలిపారు. పరిశ్రమలు, సేవారంగ సంస్థల అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందన్నారు. డీ.ఈ. షా ఇండియా మూడు దశాబ్దాలుగా సాధించిన విజయాలను మంత్రి అభినందించారు. సాంకేతికత, ఆర్థిక సేవలు, పరిశోధన రంగాల్లో సంస్థ విశిష్టమైన సేవలు అందిస్తోందన్నారు. హైదరాబాద్‌ను తమ అభివృద్ధి కేంద్రంగా ఎంచుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. కొత్త కార్యాలయం ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు మరింత మిగతా 2లో..

## ప్రధాని మోడీకి జగన్ శుభాకాంక్షలు

- 25 ఏళ్ల ప్రజాసేవకు అభినందనలు
- చరిత్రాత్మక మైలురాయిగా అభివర్ణన
- సామాజిక మాధ్యమంలో సందేశం
- ప్రధాని సేవలను ప్రశంసించిన జగన్



**అమరావతి, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన మోదీ రాజకీయ, పరిపాలనా ప్రస్థానం భారత ప్రధానిగా కొనసాగుతూ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదిక ద్వారా స్పందించిన జగన్, ఈ సందర్భాన్ని చరిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, అనంతరం భారత ప్రధానిగా నిరంతరాయంగా 25 సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగడం అరుదైన ఘట్టమని తెలిపారు. ఈ సుదీర్ఘ ప్రయాణం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి అందిస్తున్న సేవలను కొనియాడుతూ జగన్ అభినందనలు మిగతా 2లో..



## టీఆర్ఎస్‌లోకి నిర్మల్ బీజేపీ నేతల చేరిక

- ఖానాపూర్‌లో రాజకీయ సమీకరణాలకు కొత్త మలుపు
- కల్వకుంట్ల కవిత సమక్షంలో కండువా కప్పుకున్న నాయకులు
- ఇంద్రవెల్లి సంకల్ప సభ విజయవంతానికి పిలుపు

**నిర్మల్, (వార్త వేదిక సూర్య):** నిర్మల్ జిల్లా రాజకీయాల్లో కీలక పరి ణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుంచు ఎల్లయ్య తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఖానాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులతో కలిసి ఆయన పార్టీ కండువా కప్పుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మిగతా 2లో..

## హరీశ్‌రావు విమర్శలు.. వాస్తవాలను దాచలేవు

- యాదాద్రి పవర్ ప్లాంట్‌కు బొగ్గు లింకేజీపై గత ప్రభుత్వానిదే తప్పిదం
- విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ఆలోచన లేదు..
- ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేస్తాం
- యాదాద్రి విద్యుత్ యూనిట్ ధర రూ.6.66..
- వినియోగదారులపైనే అదనపు భారం
- వారానికి ఒకసారి ఆధారాలతో వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతాం: భట్టి విక్రమార్క



**హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర విద్యుత్ రంగం, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న విమర్శలకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలకు సమాధానం చెప్పకుండా ప్రతిపక్షంలో ఉన్నామనే కారణంతో ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు కేటాయింపులు, సరఫరా లింకేజీలను ముందుగానే నిర్ధారించకుండా నిర్మాణం చేపట్టడం గత ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 140 గురువారం 8 అక్టోబర్, 2026

# ఓటు హక్కును కాపాడుకుందాం.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యాంగాన్ని కాపాడేందుకు సంకల్పంతో నిరసన చేపట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కాంగ్రెస్ నాయకత్వంలో దేశా నికి స్వాతంత్ర్యం సాధించినట్లే.. ప్రస్తుతం రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాంగబద్ధంగా స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ప్రజల విశ్వాసాన్ని కాపాడాల్సిన బాధ్యత కలిగి ఉందన్నారు. ఓట్ల తొలగింపు, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని, ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కాంగ్రెస్ అనేక సందర్భాల్లో కోరిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు.

### ‘ఓటు బచావో–దేశ్ బచావో’

ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాం క గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తదితర నాయకులను అరెస్ట్ చేయడాన్ని కాం గ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అణచివేయడం ద్వారా ప్ర జాస్వామ్యాన్ని బలహీనపరచలేరన్నారు. ఈ అరెస్టులకు నిరసనగా ఢిల్లీ నుంచి హైదరా బాద్ వరకు కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్ర మాలు చేపడుతోందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి కూడా ఢిల్లీలో జరుగుతున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని అరెస్టులను ఖండించారని చెప్పారు. రాజీవ్ గాంధీ హయాంలో 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించబడిందని మంత్రి గుర్తుచేశారు. ఓటు హక్కు ప్రతి భారతీయుడి ప్రజాస్వామ్య గు ర్తింపు అని, అర్హులైన వారి ఓటును అక్రమం గా తొలగిస్తే ప్రజాస్వామ్యానికి నష్టం జరుగు తుందని అన్నారు. ఈ ఉద్యమం కేవలం కాం గ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, ప్రతి ఓటరు హక్కుకు సంబంధించిన అంశమని చెప్పారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం బాధ్యత ఓట్లను తొలగించడం కాదని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును నమోదు చేసి ఓటర్ల జాబితాను పారదర్శకంగా నిర్వహించడమేనని అన్నా రు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఓటు హ క్కు పరిరక్షణ సందేశాన్ని గ్రామగ్రామాన, ఇంటింటికీ తీసుకెళ్లాలని మంత్రి పిలుపుని చ్చారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి సం ఘటితంగా పోరాడాలని అన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వంటి మహనీయులు అందించిన ప్రజాస్వామ్య వి లువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ఆందోళనలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. “ఓటు బచావో–దేశ్ బచావో” నినాదాలతో కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.

# మోదీకి జగన్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశారు. ప్రజా జీవితంలో దీర్ఘకాలం కొనసాగుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఆయనను అభినందించారు. భవిష్యత్తులో కూడా దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. మోదీ ప్రజాసేవా ప్రయాణం గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమై అనంతరం దేశ ప్రధానిగా విస్తరించిన విషయం తెలిసిందే. ఈ కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా సంస్కరణలు అమలు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మోదీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్ కూడా తన సందేశం ద్వారా అభినందనలు తెలియజేశారు. మోదీ ప్రజాసేవా ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ జగన్ తన సందేశాన్ని ముగించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి కొనసాగాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# దద్దరిల్లిన ఢిల్లీ..

(మొదటి పేజీ తరువాయి)<

మొదలుపెట్టారు. ఆ మార్గంలో ఉన్న అశోకా రోడ్డు, టాల్‌స్టాయ్ లేన్ తదితర ప్రాంతాలలో పలు అంచెల బారికేడ్లు, పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించారు. పోలీసుల ఆంక్షలను దాటుకుంటూనే ఎంపీల బస్సులు శాంగ్రిలా హోటల్ వద్దకు చేరుకున్నాయి. సాగర్ రత్న హోటల్ నుంచి ఇక్కడికి ఉన్న దూరం కిలోమీటరున్నర మాత్రమేగానీ.. అక్కడికి బస్సులు రావటానికి రెండుగంటలకుపైగా సమయం పట్టింది. అక్కడ పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతర్ మంతర్ వద్ద నిరసనలకు 10 రోజుల ముందే అనుమతి తీసుకోవాలని, సెంట్రల్ విస్టా పరిసరాల్లో ధర్నాలు నిషేధమని పోలీసులు నేతలకు తెలియజేశారు. దీంతో రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఎంపీలు, నేతలు, కార్యకర్తలు బస్సులు దిగి.. అక్కడికి ఒక కి.మీ. దూరం ఉన్న జంతర్‌మంతర్ దిశగా నడుచుకుంటూ వెళ్లటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసు అధికారులపై రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగగా.. ప్రియాంక గాంధీ రోడ్డుపైనే పడుకొని నిరసన తెలిపారు. చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకొని నినాదాలు చేశారు. ఆమెకు సంఘీభావంగా పలువురు మహిళా నేతలు కూడా రోడ్డు మీదే కూర్చున్నారు. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసేంతవరకూ తమ నిరసన ఆగబోదని, దేశంలోనే అత్యంత పవిత్రమైన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు చేస్తున్న పోరాటమని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను మోదీ, అమిత్‌షా ఆపలేరని చెప్పారు. పోలీసులు పలువురు నేతలు, కార్యకర్తలు, ఎంపీలను బలవంతంగా ఈడ్చుకెళ్లి బస్సులు, వ్యాన్లలోకి ఎక్కించారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సుమారు గంటసేపు రోడ్డుపైనే ఉండి నిరసన తెలిపారు. ప్రతిపక్షాలను సీఈసీ ఎందుకు కలవరో చెప్పాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో తొలుత రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా మోసుకెళ్లి పోలీస్ వ్యాను ఎక్కించారు. ఆ తర్వాత ప్రియాంక గాంధీని కూడా ఓ బస్సులోకి తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ప్రతిఘటించాయి.

### ప్రాణార్పణకైనా సిద్ధం: ప్రియాంక

పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో ప్రియాంక గాంధీ గట్టిగా నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటం కోసం ప్రాణాలు అర్పించటానికైనా తాము సిద్ధమని చెప్పారు. ఎన్నికల కమిషనర్లను కలవాలనుకుంటున్న ఎంపీల పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారని, ఎంపీలను కొడుతున్నారని ఆరోపించారు. పోలీసులు తనను గోళ్లతో రక్కారని, పలుచోట్ల గాట్లు పడ్డాయని ప్రియాంక తెలిపారు. కాగా, రాహుల్‌గాంధీని తరలిస్తున్న బస్సు టైర్ పంచరు కావటంతో, ఆయనను మరో వాహనంలో పోలీసులు తరలించారు. బస్సు టైర్‌ను పంచర్ చేసింది తమ యోధులైన కార్యకర్తలేనని కాంగ్రెస్ పార్టీ తర్వాత ప్రకటించింది. అదుపులోకి తీసుకున్న నేతలను ఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియానికి, బారకంభా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి 8 గంటల సమయంలో విడుదల చేశారు. ఈ నిరసనల్లో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, ఆర్ రఘురాం రెడ్డి, గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బస్సు ఎక్కి నిరసన తెలిపారు. తృణమూల్, సీపీఐ, సీపీఎం, ఆర్జేడీ, ఐయూఎంఎల్ తదితర పార్టీల నేతలు, ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత, కేరళ ముఖ్యమంత్రి సతీశన్ కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అకస్మాత్తుగా నిర్ణయించటంతో.. ఎస్పీ, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల ఎంపీలు రాలేకపోయారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఢిల్లీలో జరిగిన నిరసనలపై పోలీసుల ఆంక్షల నేపథ్యంలో అక్టోబరు 7వ తేదీని భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డేగా కాంగ్రెస్ ప్రకటించింది. గురువారం దేశవ్యాప్తంగా భారీ నిరసనలు చేపట్టాలని అన్ని రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను ఏఐసీసీ ఆదేశించింది.

### వెనకడుగు వేయబోం: ఖర్గే

అరెస్టులు, పోలీసు కేసులకు భయపడే ప్రసక్తే లేదని మల్లికార్జున ఖర్గే తేల్చిచెప్పారు. ‘రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి రోడ్డెక్కడం, అరెస్టవడం, కేసులు ఎదుర్కోవడం.. వీటన్నింటికీ కాంగ్రెస్ పార్టీ, విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి’ అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి మధ్య ఉన్న పొత్తు బట్టబయలైందని ఆరోపించారు. అహంకారంతో అధికారం చెలాయిస్తున్న ప్రభుత్వం ప్రజల సంకల్పం ముందు ఎక్కువ కాలం నిలవదని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం కుప్పకూలటాన్ని చూస్తున్నామని, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని అరెస్టు చేయటం కేంద్రంలోని ఫాసిస్టు ప్రభుత్వానికి హాబీగా మారిందని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ దుయ్యబట్టారు.

### నేడు భారీ నిరసనకు ప్రణాళిక!

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని ఇండియా కూటమి నిర్ణయించింది. జంతర్‌మంతర్‌కు వెళ్లకుండా బుధవారం పోలీసుల ఆంక్షలు, అరెస్టుల నేపథ్యంలో.. భవిష్యత్ కార్యాచరణపై సమాలోచన జరిపారు. గురువారం మరింత పెద్ద ఎత్తున నిరసనలు జరపాలని నిర్ణయించారు. దీంట్లో కూటమికి చెందిన ఎంపీలు, నేతలు భారీ సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, 15 మందితో కూడిన ప్రతిపక్ష నేతల బృందం రాష్ట్రపతి ముర్మును కలవటానికి అపాయింట్‌మెంట్ కోరామని, 10 మందికి అనుమతి ఇచ్చారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతిని కలిసే బృందంలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఉంటారని సమాచారం.

# టీఆర్ఎస్‌లోకి నిర్మల్ బీజేపీ నేతల చేరిక

(మొదటి పేజీ తరువాయి)

ఈ చేరికలతో ఖానాపూర్ ప్రాంతంలో పార్టీ బలోపేతానికి కొత్త ఊపు లభిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్తగా చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై నాయకులతో చర్చించారు. గ్రామస్థాయిలో ప్రజలతో మరింత మమేకమై పార్టీ బలాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకం లక్ష్మణ్, గడ్డం భీముడు, కె. రాజేందర్, కస్తూరి అర్జున్, శ్రీపెల్లి శేఖర్ వంటి సర్పంచులు కూడా చేరారు. వీరితో పాటు ఉప సర్పంచులు పి. రాజు, చింటు కాంతి, గంపల భూమన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ సింగ్, షిండే సదాశివ, మాజీ సర్పంచులు ఎ. శంకర్ తదితరులు పార్టీలో చేరడం విశేషంగా నిలిచింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు సమిష్టిగా పనిచేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అలాగే నాయకపోడ్, కోలం తదితర గిరిజన సంఘాలకు చెందిన ప్రముఖులు కూడా ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేనలో చేరారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ, గ్రామీణ అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై పార్టీ చేస్తున్న కృషి తమను ఆకర్షించిందని వారు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అవసరమని అభిప్రాయపడ్డారు. కొత్తగా చేరిన నాయకులను ఉద్దేశించి మాట్లాడిన కల్వకుంట్ల కవిత, నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ విస్తరణ కోసం సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ఈ నెలలో ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పార్టీ కార్యక్రమాలను విస్తరించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత బలాన్ని పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని ఆమె కోరారు.



# ట్రూ అప్ చార్జీల భారాన్ని తప్పించుకునేందుకు కుంటి సాకులు

## రూ.5,420 కోట్ల విద్యుత్ భారంపై ఎందుకు సమాధానం చెప్పలేదు?

## రైతులకు సక్రమంగా కరెంట్ ఇస్తే సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు ఎందుకు?

## రాష్ట్ర విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం: హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై మోపుతున్న రూ.5,420 కోట్ల భారంపై తాము అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం చెప్పలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. సంబంధం లేని కాగితాలు చూపిస్తూ ప్రతిపక్షం ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. ప్రజలపై మోపిన విద్యుత్ భారాన్ని ఉపసంహరించుకుంటారని, పండుగ వేళ శుభవార్త చెబుతారని ఆశిస్తే నిరాశే మిగిలిందని అన్నారు. రూ.5,420 కోట్ల భారాన్ని ప్రజల నుంచి వసూలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్న తీరు ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని విమర్శించారు. రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, రైతులు కరెంట్ కోసం సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు ఎందుకు చేస్తున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. రోడ్లపైకి వచ్చి రైతులు ఆందోళనలు చేస్తున్నా విద్యుత్ కోతలు లేవని చెప్పడం సరికాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఈ స్థాయిలో కరెంట్ కోసం రోడ్లెక్కారా అని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు విద్యుత్ కోసం పోరాటాలు చేస్తున్నారని, లో–వోల్టేజీ సమస్యతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు.

భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ 2018 ఫిబ్రవరి 15న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం సింగరేణి గనుల నుంచి 14 ఎంఎంటీపీఏ జీ–9 గ్రేడ్ బొగ్గును యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌కు కేటాయించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. అలాంటప్పుడు బొగ్గు కేటాయింపు లేదని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. ఎల్‌నినో కారణంగా యాదాద్రిలో 3,000 మెగావాట్లు, భద్రాద్రిలో 540 మెగావాట్లు, కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందన్న అంశాన్ని ప్రస్తావించారు. రాష్ట్రంలో మొత్తం 140 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉండగా 89 మిలియన్ యూనిట్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నట్లు ప్రభుత్వమే చెప్పిందని, దీనికి కారణం ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. సింగరేణిలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనను తీసుకొచ్చి అధిక ధరలకు టెండర్లు కట్టబెట్టి అనుయాయులకు లబ్ధి చేకూర్చారన్న ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఆ టెండర్లను రద్దు చేయకపోవడం, విచారణ జరపకపోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను పక్కనపెట్టి సింగరేణి నిర్మిస్తున్న 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్‌ను రాజస్థాన్‌కు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నది ప్రభుత్వమేనని ఆరోపించారు. అలాగే ఎలాంటి పెట్టుబడి లేకుండా తక్కువ ధరకు 1,600 మెగావాట్ల విద్యుత్‌ను రాష్ట్రానికి సరఫరా చేస్తామని ఎన్‌టీపీసీ ప్రతిపాదించినా తిరస్కరించారని విమర్శించారు. 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు చూపించి ఆదాయపు పన్ను, కోల్ సెస్, డీఎంఎఫ్‌టీ చెల్లించారన్న ఆరోపణలను హరీశ్‌రావు ప్రస్తావించారు. ఆ బొగ్గు నిల్వలు ఉన్నాయని అప్పట్లో చెప్పిన ప్రభుత్వం బొగ్గు కొరత ఉందని చెప్పడం ఎలా సాధ్యమన్నారు.

# హరీశ్‌రావు విమర్శలు వాస్తవాలను కప్పిపుచ్చలేవు

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు సంబంధించిన పత్రాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ పీక్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందన్నారు. దాదాపు 20 వేల మెగావాట్ల డిమాండ్ ఉన్నప్పటికీ విద్యుత్ కోతలు లేకుండా సరఫరా కొనసాగిస్తున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యుత్ సంస్థల అధికారులు, సిబ్బందిని అభినందించాల్సింది పోయి తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు.

### ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు

డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలను ప్రైవేటీకరించబోతున్నారనే ప్రచారాన్ని భట్టి ఖండించారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానమని తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణానికి 2015 ఫిబ్రవరి 16న ఎల్‌ఓఐ ఇచ్చారని భట్టి తెలిపారు. థర్మల్ ప్లాంట్ నిర్మాణంలో స్థలం, డీపీఆర్‌తో పాటు బొగ్గు కేటాయింపు, సరఫరా లింకేజీ అత్యంత కీలకమన్నారు. 2016 ఏప్రిల్ 20న సింగరేణి, టీఎస్‌జెన్‌కో మధ్య కుదిరిన ఒప్పందంలో యాదాద్రికి అవసరమైన 14 మిలియన్ టన్నుల బొగ్గులో ఏడు మిలియన్ టన్నులు మాత్రమే సింగరేణి సరఫరా చేసేలా నిర్ణయించారని చెప్పారు. మిగిలిన బొగ్గును దిగుమతి చేసుకునేందుకు ఎంఎస్‌టీసీతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. అయితే ఆ ఒప్పందాలు అమలు కాలేదని, చివరకు 2022 ఏప్రిల్ 27న మొత్తం 14 మిలియన్ టన్నుల బొగ్గును సింగరేణి నుంచే సరఫరా చేస్తామని మరో అవగాహన ఒప్పందం చేసుకున్నారని వివరించారు. 2022–23 నాటికి సింగరేణిలో జీ–9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం కేవలం 1.71 మిలియన్ టన్నులు మాత్రమే ఉందని భట్టి తెలిపారు. అలాంటప్పుడు యాదాద్రి ప్లాంట్‌కు ఏడాదికి 14 మిలియన్ టన్నుల బొగ్గును ఎలా సరఫరా చేస్తారని ప్రశ్నించారు. బొగ్గు కేటాయింపులు లేకుండానే పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం వల్లే ప్రస్తుత సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు కొత్త బొగ్గు బ్లాకులను సాధించే విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని భట్టి ఆరోపించారు. 2014–15లో సింగరేణి 52.66 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా, 2025–26లో 62.07 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి, డిస్పాచ్ సాధించిందని తెలిపారు. 2014–2024 మధ్య 14 బొగ్గు బ్లాకులు మూతపడటంతో సుమారు 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి తగ్గిందని పేర్కొన్నారు.

# దసరాకు 7వేల ప్రత్యేక బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక రూపొందించింది. పండుగ తర్వాత తిరుగు ప్రయాణం నేపథ్యంలో ఈ నెల 25, 26వ తేదీల్లో కూడా రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్లచెరువు), ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్‌రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనుంది. పండుగ రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను www.tgsrtcbus.in వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా స్పెషల్ బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040–69440000, 040–23450033లలో సంప్రదించాలని సూచించింది.

### రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే..

దసరాకు నడిపే ప్రత్యేక బస్సుల్లో ప్రయాణికుల నుంచి ఆర్టీసీ అదనపు చార్జీలు వసూలు చేయనుంది. తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సుల్లోనూ ఈ సవరించినచార్జీలను వసూలు చేస్తారు. రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. కాగా, రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణించే అవకాశాన్ని పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్‌తోపాటు దసరాకు నడిపే స్పెషల్ బస్సుల్లోనూ కల్పించనున్నారు. ప్రత్యేక బస్సుల్లో అదనపు చార్జీలను జీవో నంబరు 16 ప్రకారం వసూ లు చేయనున్నారు. స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకునే వీలు కల్పిస్తూ 2003లో రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 రెట్ల వరకు టికెట్ ధరల సవరణను ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఆర్టీసీ అమలు చేస్తోంది. ఏర్పడిన నాటి నుంచి ప్రతి ప్రధాన పండుగకు దీనిని అమలు చేస్తోందని సంస్థ ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు.

# పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రపంచ స్థాయి సంస్థల విస్తరణతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు లభిస్తుందని చెప్పారు. యువతకు నైపుణ్యాధారిత ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సాంకేతిక, ఆవిష్కరణల కేంద్రంగా గుర్తింపు పొందిందని శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు నగరాన్ని తమ కార్యకలాపాల కేంద్రంగా ఎంచుకుంటున్నాయని తెలిపారు. మౌలిక సదుపాయాలు, ప్రతిభావంతులైన మానవ వనరులు హైదరాబాద్ ప్రత్యేకతగా నిలుస్తున్నాయని వివరించారు. డీ.ఈ. షా ఇండియా బృందానికి మంత్రి మరోసారి అభినందనలు తెలియజేశారు. సంస్థ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఇలాంటి సంస్థల భాగస్వామ్యం మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ‘ఉపాధి’ ఆల్‌టైమ్ రికార్డు

## గత ఐదేళ్లలో ఎన్నడూ లేనంతగా అక్టోబర్‌లో రోజుకు 2.54 లక్షల మందికి పైగా హాజరు

## ప్రభుత్వ ప్రత్యేక చర్యలు ఫలితం..

## వేజ్ సీకర్ల సంఖ్య మరింత పెంచాలని మంత్రి సీతక్క ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల ద్వారా కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గుతున్న నేపథ్యంలో గ్రామీణ కూలీలకు ప్రత్యామ్నాయంగా ఉపాధి హామీ పనులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. అక్టోబర్‌లో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీల సంఖ్య గణనీయంగా పెరిగింది. మంగళవారం ఒక్కరోజే 2,54,812 మంది కూలీలు ఉపాధి హామీ పనులకు హాజరయ్యారు. వీబీ–జీ రామ్ జీ అమలు ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో నమోదైన అత్యధిక రోజువారీ కూలీల హాజరు ఇదేనని అధికారులు తెలిపారు. గత ఐదేళ్ల అక్టోబర్ నెలల్లో రోజువారీ సగటు వేజ్ సీకర్ల సంఖ్యతో పోలిస్తే ఈ పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. 2025 అక్టోబర్‌లో రోజుకు సగటున 24,750 మంది మాత్రమే ఉపాధి హామీ పనులకు హాజరుకాగా, 2026 అక్టోబర్‌లో రోజువారీ సగటు వేజ్ సీకర్ల సంఖ్య 2.16 లక్షలకు చేరింది. వ్యవసాయ పనులు తగ్గుతున్న సమయంలో గ్రామీణ కుటుంబాలకు ఆదాయ భద్రత కల్పించేందుకు ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, గ్రామాల్లో పని కోరుతున్న ప్రతి కుటుంబానికి వీలైనంత త్వరగా ఉపాధి కల్పించాలని మంత్రి సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి వేజ్ సీకర్ల సంఖ్యను మరింత పెంచాలని ఆదేశించారు.

### 15 రోజుల్లో జాబ్ కార్డులు

కొత్తగా ఉపాధి హామీ కార్డులు కోరుతున్న వారికి 15 రోజుల్లోగా జాబ్ కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. పని కోరే కూలీలను గుర్తించి, వారికి అందుబాటులో ఉన్న పనుల వివరాలను తెలియజేయడంతో పాటు, ఎక్కువ సంఖ్యలో కూలీలు పనుల్లో పాల్గొనేలా చూడాలని స్పష్టం చేశారు. మంత్రి సీతక్క ఆదేశాలతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. కూలీలతో నేరుగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవడంతో పాటు, పని కోరుతున్న వారికి వెంటనే ఉపాధి కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలతో ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న కూలీల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే మంగళవారం 2,54,812 మంది కూలీల హాజరుతో అక్టోబర్‌లో ఆల్‌టైమ్ రికార్డు నమోదైంది.



గురువారం
08 అక్టోబర్, 2026
సంపుటి: 2
సంచిక: 139
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# యాదాద్రి భువనగిరి

## ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కారం

తుర్కపల్లి, 7(వార్త వేదిక సూర్య):



దత్తాయిపల్లి గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుక విద్యుత్ స్తంభాల సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు ఇటీవల అనగా నిన్న మార్నింగ్ వాక్ లో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంలో ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ మరియు అవసరమైనా కొత్తది ట్రాన్స్ఫర్ అదేవిదంగా ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు తుర్కపల్లి విద్యుత్ శాఖ ఏఈ శ్రీ బిక్షపతి గారు వెంటనే స్పందించారు. అందులో భాగంగా దత్తాయిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ జేరిపోతుల కరుణాకర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ పనులు మరియు ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ స్తంభాలు వేయడం జరుగుతుంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి గారికి సహకరించిన ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు, నాయకులకు గ్రామ ప్రజలకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి అందరికి పేరు పేరున గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ గారు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.

## పోషకాహారం తీసుకోవాలి



బొమ్మలరామారం, అక్టోబర్ 7(వార్తా వేదిక సూర్య):

అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం ప్రతి ఒక్క సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ధీరావత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని వాలు తండా లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోషణ ఆహారంతో తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే చిన్న పిల్లలకు, గర్భవతులకు పోషణ నాణ్యమైన ప్రోటీన్లు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ లలిత, అంగన్వాడి టీచర్ సరోజ, వార్డు మెంబర్ అమృత దేవ్ సింగ్ ,ఏఎ న్ఎం జయశ్రీ, ఆశా వర్కర్ కవిత, వివోఏ శోభ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వలిగొండ, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):



నేటి డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రవి సూచించారు. బుధవారం పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సైబర్ నేరాలపై అవగాహన కల్పించే వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఓటిపి , బ్యాంక్ వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని తెలిపారు. ఆన్లైన్ లో డబ్బులు పంపే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని, ఉచిత బహుమతులు, లాటరీ తగిలిందని వచ్చే మెసేజ్ లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణచందర్ రాజుకు ఘన సన్మానం

ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 07 (వార్త వేదిక సూర్య):



యాదాద్రి భువనగిరి జిల్లా రాయిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికల్లో డైరెక్టర్ గా ఎన్నికైన మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజును మండల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన పూర్ణచందర్ రాజు, తన సమీప అభ్యర్థిపై 700 ఓట్ల అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించారు. స్థానిక బ్రిలియంట్ పాఠశాల ఆవరణలో ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మోదుగుకుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి, పాతగాని మల్లేశ్, అజీమొద్దీన్, పంజాల కృష్ణమూర్తి, జన్నాయికోడె యుగంధర్, తడ్క హరిబాబు, చెరుకు శ్రీనివాస్, చంద్రశేఖర్ రావు, నాగం యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులే కీలకం

**పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు సమర్థవంతమైన నాయకత్వం వహించాలి**

**ఎఫ్ఎల్ఎన్‌లో మెరుగైన ఫలితాల కోసం 'రీడింగ్ అవర్' అమలు చేయాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి**

భువనగిరి టౌన్ అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):



జిల్లాలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు కీలక పాత్ర పోషించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు సమర్థవంతమైన నాయకత్వం అందిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ఒకరోజు సమీక్షా సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్‌లో మెరుగైన ప్రగతి సాధించేందుకు ప్రతి పాఠశాలలో వారానికి ఒక గంట 'రీడింగ్ అవర్' కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. మండలాలు, కాంప్లెక్స్‌ల వారీగా పాఠశాలల పనితీరును సమీక్షించాలని, వివిధ అంశాల్లో వెనుకబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కారణాలు అడిగి తెలుసుకోవాలని సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నాటికి ఆయా పాఠశాలల్లో స్పష్టమైన ప్రగతి కనిపించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుతో పాటు విద్యా ప్రమాణాల విషయంలో జిల్లాను ఉన్నత స్థాయిలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్, ఎ.ఎక్స్.ఎల్., మధ్యాహ్న భోజనం, నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, ప్రతిభా గ్రేడ్ ఇండెక్స్, అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్, పూర్వ ప్రాథమిక విద్య, ఎఫ్ఆర్ఎస్, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, యూ–డైస్ డ్రాప్ బాక్స్, ఆధార్, అపార్, మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు, సమగ్ర శిక్ష, పీఎం శ్రీ సివిల్ పనులు, నిధుల వినియోగం, ఏకరూప దుస్తులు, బూట్లు, బెల్టులు, ఎస్‌హెచ్‌వీఆర్, ప్రశస్త్, ఓపెన్ స్కూల్ ప్రవేశాలు, పదో తరగతి పరీక్షల ప్రణాళిక తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సీహెచ్ శ్రీనివాస్, జిల్లా కామన్ పరీక్షల బోర్డు అధికారి పాండు, ప్రభుత్వ పరీక్షల విభాగం అదనపు కార్యదర్శి శ్రీనివాస్, సెక్టోరియల్ అధికారులు అండాలు, శ్రీహరి అయ్యంగార్, పెసరు లింగారెడ్డి, జానీ ఆఫ్ఘన్, ఎం. నరహరి, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, స్కౌట్స్ అధికారి కే.కే. శ్రీధర్, పాఠ్య పుస్తకాల సహాయ శాఖాధికారి బి. రమేష్, ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర బాధ్యు లు కావ్య, చందనతో పాటు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు, కేజీబీవీ ఎస్ఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది టీచర్లే



**కనుల పండుగగా ట్రస్మా ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం**

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదాద్రి భువనగిరి బ్యూరో అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య): సమాజంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత ఉన్నతమైన స్థానం ఉపాధ్యాయులదేనని, వారు అందించే విద్యాబుద్ధులే విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. బుధవారం యాదగిరిగుట్టలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(ట్రస్మా) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆచార్య దేవోభవ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయులకు 'ఆచార్య దేవోభవ' పురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, నైతిక విలువలే తనను నేడు ఎమ్మెల్యే స్థాయికి చేర్చాయని గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఎలాంటి స్వార్థం ఉండదని, సొంత పిల్లలకంటే ఎక్కువగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తారని కొనియాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ది లోకానికి వెలుగునిచ్చేది గురువులేనని అన్నారు. ఒక విద్యార్థి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా సంతోషపడేది గురువులేనని తెలిపారు.

**టీచర్ల గౌరవార్థం 'Tr.' హోదా విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా**

వైద్యులకు పేరు ముందు 'డాక్టర్(Dr.)' అని ఎలాగైతే గుర్తింపు ఉంటుందో, అదే తరహాలో ఉపాధ్యాయులకు కూడా పేరు ముందు 'టీచర్(Tr.)' అనే హోదా కల్పించే విధానాన్ని కర్ణాటకలో అమలు చేశారని, ఇదే తరహా గౌరవాన్ని తెలంగాణలోని ఉపాధ్యాయులకు కూడా అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అమలు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. యువత చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, సలహాదారుడు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, గౌరవాధ్యక్షులు బండి రాజుల శంకర్, ప్రధాన కార్యదర్శి సయ్యద్, కోశాధికారి అచ్చయ్య గౌడ్, జిట్టా ధనాపరెడ్డి రాష్ట్ర, జిల్లా నాయకులు రామిరెడ్డి, ఉపేందర్ రెడ్డి వివిధ పాఠశాలల కరస్పాండెంట్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు వినతి



రామన్నపేట, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య)

రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటు, సిబ్బంది , కోర్టు పరిధి మంజూరు చేయాలని కోరుతూ నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది జినుకుల ప్రభాకర్ నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పూస బాలకిషన్, గుత్త నరసింహారెడ్డి, పిట్ట వెంకట్‌రెడ్డి, రామిని రమేష్, శంబాల వెంకటేశం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కోర్టుకు సంబంధించిన ఫైలును తక్షణమే పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. రామన్నపేటలో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవ తీసుకుని కృషి చేస్తున్నందుకు స్థానిక న్యాయవాదులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కోర్టు ఏర్పాటు అయ్యే వరకు తన పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా తెలిపారు.

## విద్యార్థినీలు స్వతగా స్థాయిలో ఎదగాలి

మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్త వేదిక సూర్య):



విద్యార్థినీలు ఉన్నత స్వతగా ఎదగాలని తహశీల్దార్ పి.జ్యోతి కోరారు. మహిళ సాధికారత, బేటి బచావో బేటి పడవో అంశంపై స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయం విద్యార్థినీలకు బుధవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లా డుతూ ఆడపిల్లల ప్రాముఖ్యత తెలియజేస్తూ ఆడపిల్లలు చదువులో ప్రావీణ్యత పొందటంతో పాటు స్వతగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ నుంచి వచ్చిన లైబ్రరీ పుస్తకాలను విద్యార్థినీలకు అందజేశారు.

## ఓటు చోరీ సూత్రదారి జ్ఞానేష్ కుమార్ దిగిపోవాలి

**డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్**

**రామన్నపేటలో డివైఎఫ్ఐ నిరసన కార్యక్రమం**

**డివైఎఫ్ఐ నాయకులతోపోలీస్ వాగ్వాదం**



రామన్నపేట అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):

డివైఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని సంచలనంగా మారిన ఓట్ చోరీ అనే అంశం మీద దేశమే అట్టుడికి పోతున్న సందర్భంలో వివిధ రూపాలలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము ప్రధాన ఎన్నికల కమిషన్ సిఈసి జ్ఞానేష్ కుమార్ ఒంటెద్దు పోకడతోటి దేశంలోనే మూడున్నర కోట్ల ఓట్లను చోరీ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహేళన చేసే విధంగా చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జ్ఞానేష్ కుమార్ మాత్రమే దేశంలో గాని రాష్ట్రంలో గాని పొట్ట తిప్పల కోసం చిన్న చిన్న దొంగతనాలు చేసినటువంటి సామాన్య ప్రజలను తీవ్ర స్థాయిలో ఇబ్బందుల గురి చేసి జైలులో నిర్బంధిస్తున్న తరుణంలో మరి జ్ఞానేశ్వర్ బయట ఎందుకు ఉండాలో కేంద్ర ప్రభుత్వం కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని అన్నారు ఓట్ చోరీ చేసి ప్రశాంతంగా రూములలో సేధా తీరుతున్న జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే బర్తరఫ్ చేసి జైల్లో పెట్టాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము ఇది కేవలం కేంద్ర ప్రభుత్వ యొక్క అండదండలతోటి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు అదే విధంగా బెంగాల్ రాష్ట్రంలో 90 లక్షల ఓట్లను తీసేసి నకిలి ప్రభుత్వం ఏర్పాటు అయింది అని కూడా అన్నారు.

## గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

మోత్కూరు,అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):



గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మున్సిపల్, మండల పరిధిలోని పూరి గుడిసెలో నివసిస్తున్న లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఇందిరమ్మ ప్రధానిగా ఉన్న సమయంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని, రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బారాస ప్రభుత్వ హాయంలో ఏ ఒక్క నిరుపేదలకు ఇండ్లు మంజూరు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోని నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క ఇంటికి 5 లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందజేస్తుందని, ఇప్పటికీ 22,000 కోట్ల రూపాయలు ఇండ్ల నిర్మాణానికి మంజూరు చేసిందని తెలిపారు. రెండో దశలో ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 2000 ఇండ్లు మంజూరు అయ్యాయని,ఇందులో తుంగతుర్తి నియోజకవర్గంలో 9 మండలాలు అందులో రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రెండు వేల ఇండ్లలల్లో 500 రేకుల షెడ్డు నిర్మించుకొని జీవిస్తున్న ప్రజలకు రెండు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇళ్ల కింద మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. మిగతా 1500 ఇండ్లు అర్హులైన నిరుపేదలకు ఇండ్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు దసరా వరకు రెండు లక్షల ఇల్లు పూర్తి కావోచ్చని సామేల్ పేర్కొన్నారు. నిరుపేదలే లక్ష్యంగా ప్రజా పాలనలో గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూనే ఉంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 70 శాతం కాస్మోటిక్ ఛార్జీలు 40% అందిస్తున్నామన్నారు. అనంతరం హౌసింగ్ పిడి అలివేలు మాట్లాడుతూ రాష్ట్రంలో గుడిసెలు లేని నిరుపేద కుటుంబాలు ఉండకూడదని రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతలో ఒక సంకల్పంతో ముందుకు వెళ్తుందన్నారు. మొదటి, రెండో విడత కలిపి 9650 ఇండ్లు మంజూరైయ్యాయని ఇందులో , 4960 పూర్తి అయినట్లు తెలిపారు. మోత్కూరు మున్సిపల్, 20 మండలానికి 20 గుడిసెలు లేని లబ్ధిదారులకు మంజూరైనట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో బాలాజీ నాయక్ అధ్యక్షత వహిం చారు. హౌసింగ్ డిప్యూటీ ఈఈ శ్రీరాములు, తహశీల్దార్ పి.జ్యోతి, మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున రెడ్డి, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహ్మా రెడ్డి,గడ్డం సోమ నర్సయ్య బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి: 2
సంచిక: 140
గురువారం
8 అక్టోబర్, 2026

# రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టులు అప్రజాస్వామికం

## సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. లేకుంటే బర్తరఫ్ చేయాలి

### డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజాహర్ డిమాండ్



భువనగిరి టౌన్, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య): పార్లమెంట్ భవనం నుంచి కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) ప్రధాన కార్యాలయం వైపు ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విపక్ష పార్టీల నేతలు, ఎంపీలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజాహర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. విపక్ష నేతలు శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని, లేకుంటే కేంద్ర ప్రభుత్వం ఆయనను బర్తరఫ్ చేయాలని మజాహర్ డిమాండ్ చేశారు. ఇండియా కూటమి చేపట్టిన ర్యాలీని అడ్డుకుని నేతలను అరెస్టు చేయడం ద్వారా జ్ఞానేష్ కుమార్‌ను కేంద్ర ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య సాన్నిహిత్యం ఉందని ఆరోపిస్తూ, బీజేపీ తీసుకునే నిర్ణయాలను బీఆర్ఎస్ స్వాగతిస్తూ వస్తోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి ఉద్యమం చేపడుతున్న సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని వ్యాఖ్యానించారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎండీ మజాహర్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్త వేదిక సూర్య):

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ శ్రీనివాస రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆకుల రవి ఉపాధ్యక్షులు చింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చుక్క కిరణ్ లతో పాటు మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు కౌన్సిలర్ అనురాధ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మలిపెద్ది రజిత రాంరెడ్డి,మాజీ సర్పంచ్ చేతరాశి వీరస్వామి మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు సన్మానం

మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్త వేదిక సూర్య):



ఇటీవల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి,చొల్లేటి సోమ నర్సింహ్మా చారి,కొమ్మిడి ప్రభాకర్ రెడ్డిలను పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షులు పోచం బిక్షపతి, వేముల నారాయణ, జిల్లా రవీందర్, మంచే గోవర్ధన్, శంభు లింగం పగడాల లక్ష్మినర్సు,ఏలూరు మత్స్య గిరి, మహేశ్వరం శ్రీనివాస్, పసునూరి సురేష్ ఎలగందుల అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సేక్రెట్ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక



మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్త వేదిక సూర్య);

హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ నిర్వహించిన సెలక్షన్ ట్రయల్లో మోత్కూరు సేక్రెట్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ఓ శివ స్వామి, ఎన్. సూర్య, టి పల్లవి సబ్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు త్రోబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి పూర్ణచందర్ రాజు, మోత్కూర్ యాదయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రో బాల్ లో రాష్ట్రస్థాయిలో.ఎంపికైన విద్యార్థులను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ తానయ్య అభినందించారు.

## అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలేవి?



బొమ్మలరామారం, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య),:

బొమ్మలరామారం మండలంలోని జలాల్పురం, యావాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న వాగు నుంచి అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తూ విక్రయిస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ వినోద్ నాయక్, బీజేవైఎం జిల్లా కోశాధికారి మడావత్ పరమేష్ నాయక్ ఆరోపించారు. షామీర్పేట వాగు నుం చి అనుమతులు లేకుండా మట్టిని తవ్వి తరలించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లడంతో పాటు, వాగు స్వరూపం దెబ్బతినే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే అడ్డుకుని, సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.మట్టి తవ్వకాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలన

మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్త వేదిక సూర్య):



బతుకమ్మ ,దసరా పండుగ ఏర్పాట్లలలో భాగంగా బుధవారం మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించారు. బతుకమ్మను ఆడుకోవడానికి ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమకు సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## పేరుకు పెద్దది వైద్యానికి చిన్నది

# మన ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిస్థితి



రామన్నపేట, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

రామన్నపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సరియైన వైద్యం లేక సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతూరని తెలుసుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ మీర్జా పజిల్ బేగ్ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహణ కార్యదర్శి నకిరేకంటి గణేష్, మండల నాయకులు బత్తుల సత్యం వడ్లకొండ సత్తయ్య పరిశీలించడం జరిగింది. మన రామన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో దాదాపుగా 20 రోజులు నుండి టెస్టులు అనేవే చేయకుండా వైద్యం చేయడం అంటే ఎంత దుర్మార్గం ఒక వ్యక్తికి సమస్య ఏందో తెలియకుండా మెడిసిన్ ఎలా ఇస్తున్నారో అర్థం కాని పరిస్థితి అలాంటి పరిస్థితి మన రామన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పడింది సరియైన మెడిసిన్ కూడా అందుబాటులో లేకపోవడం ఇంజక్షన్స్ కూడా అందుబాటులో లేకపోవడం ఒక మనిషికి కాలుకు గాయం తగిలితే దానికి ఆయింట్మెంట్ కూడా దొరకపోవడం చాలా బాధాకరమైన విషయం దీనిపై ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు, డిఎంహెచ్ఓ గారికి పరిస్థితులు తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయంపై స్పందించి తొందరగా హాస్పిటల్లో అన్ని రకాల సదుపాయాలు ఉండా లని వినతిపత్రం ఇవ్వడం జరిగింది దీనిపై పోరాటానికి సిద్ధం కావడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధం ఉంటుంది అని అధికారులకు తెలియపరచడం జరిగింది. సామాన్య ప్రజల కు పూర్తిస్థాయి వైద్యం అందే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి వినతి పత్రం ఇచ్చి ఇలాంటి సమస్య మళ్ళీ ఎదురు కాకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభం

చౌటుప్పల్, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):



వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని బుధవారం చౌటుప్పల్‌లో ప్రారంభించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా జనసేన పార్టీ నాయకులు బుధవారం ఆముదాల పరమేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆముదాల పరమేశ్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ ఓటర్ నమోదును సక్రమంగా పూర్తి చేసుకోవడం ముఖ్యమని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు, ఓటర్ నమోదు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ఆయన వివరంగా మాట్లాడారు. వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ అభ్యర్థి శ్రీ గడల శ్రీనివాసరావు గారి కోసం జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు నిరంతరం ప్రజల్లోకి వెళ్తూ ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి అర్హత ఉన్న వారు తమను సంప్రదిస్తే ఉచితంగా ఓటర్ నమోదు ప్రక్రియలో సహాయం అందిస్తామని ఆముదాల పరమేశ్ తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటర్ నమోదును పూర్తి చేసుకోవాలని కోరారు. మునుగోడు నియోజకవర్గం కో–ఆర్డినేటర్ కూనపురెడ్డి శివ కార్తీక్, మునుగోడు నియోజకవర్గం పి ఓ సి పీక ప్రవీణ్, పల్చం శ్రీకాంత్, సరికొండ సంజయ్, నిఖిల్, రమణబాబు, రాజు, గణేశ్, నజీర్, సాయి జన సైనికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:ఎమ్మెల్యే



మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్తా వేదిక సూర్య ):

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 12 వార్డులకు 9 వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడుతూ తాను నియమించిన అధ్యక్షులను ఎవరైనా ఉల్లంఘించి పార్టీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తే సహించలేదని హెచ్చరించారు. ఏ నియమకమైన పట్టణ మండల అధ్యక్షులు సూచనతో ద్వారానే ఎమ్మెల్యే సూచించిన వ్యక్తులే పార్టీ అభ్యర్థులుగా ఉంటారని తెలిపారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలో మొదటి విడతలో 167 ఇండ్లు మంజూరైయ్యాయని, రెండో విడతలు గుడిసెలు లేని నిరుపేదలకు 40 ఇండ్లు ఇచ్చామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన రాష్ట్ర ఈ మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు, గృహజ్యోతి,రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలాంటి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కూరెళ్ళ శ్రీరాములు, మందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

### తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు అందించే ఆహారంపై అవగాహన.. రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని సూచన



భువనగిరి టౌన్ అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

భువనగిరి పురపాలక కాకినాడ బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, 0–6 సంవత్సరాల చిన్నారులు, తల్లులు, పెద్దలు పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతోనే అధిక పోషకాలు లభించే ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రక్తహీనత నివారణకు ఉపయోగపడే పోషకాహార పదార్థాలను తీసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందుతున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారులకు సమతుల్య ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యామిని, సూపర్‌వైజర్ పద్మ, అంగన్‌వాడీ టీచర్ పుట్టా నాగమణితో పాటు తల్లులు, పెద్దలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

### సీతానగర్‌లో 40 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి.. నీలగిరి టాకీస్ వద్ద అదనపు ట్రాన్స్‌ఫార్మర్ అవసరం

### గ్రీవెన్స్ డేలో విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ తహెరా బబ్లు



భువనగిరి టౌన్, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

భువనగిరి పట్టణంలోని 8వ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ తహెరా బబ్లు కోరారు. బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో విద్యుత్ అధికారులను కలిసి వార్డు ప్రజల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతానగర్‌లో ఎల్‌టీ లైన్‌ను బదిలీ చేసి, విద్యుత్ సరఫరా మెరుగుపర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. సీతానగర్‌లో సుమారు 40 విద్యుత్ స్తంభాలతో పాటు కండక్టర్, వైర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా నీలగిరి టాకీస్ ప్రాంతంలో నెలకొన్న లోవోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు అదనంగా ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 8వ వార్డు పెద్ద వార్డు కావడంతో విద్యుత్ వినియోగదారుల సంఖ్య అధికంగా ఉందని, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని తహెరా బబ్లు కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సుజాయత్ అలీ కౌసర్, వస్తుపుల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రూ.15 వేల జరిమానా

### వారం రోజుల పాటు కమ్యూనిటీ సర్వీస్ చేయాలని కోర్టు తీర్పు.. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని పోలీసుల సూచన



భువనగిరి టౌన్ అక్టోబర్ 7(వార్త వేదిక సూర్య):

భువనగిరి పట్టణ పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి గౌరవ స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జరిమానాతో పాటు కమ్యూనిటీ సర్వీస్ విధించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో జూలూరు రాహుల్ (25), సత్యనారాయణ కుమారుడు, భువనగిరి నివాసి, అలాగే బీరకాయల అజయ్ (24), రామ నరసయ్య కుమారుడు, భువనగిరి నివాసి పట్టుబడ్డారు. వీరిపై నమోదైన కేసులను విచారించిన కోర్టు ఇద్దరికీ కలిపి రూ.15,000 జరిమానా విధించడంతో పాటు సత్ప్రవర్తనలో భాగంగా వారం రోజుల పాటు కమ్యూనిటీ సర్వీస్ చేయాలని తీర్పునిచ్చింది. ఈ సందర్భంగా భువనగిరి పట్టణ పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేస్తూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# నల్లగొండ

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



**సూర్యాపేట బ్యూరో అక్టోబర్ 07:(వార్త వేదిక సూర్య)**

సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటయ్య పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాసర్ల కోటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం కానుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు, గ్రామస్థులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సొంతింటి కల నెరవేరే అవకాశం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నరేష్, గ్రామ సర్పంచ్ బదావత్ వీరయ్య, సూర్యాపేట జిల్లా డీసీసీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రధాన కార్యదర్శిగా పల్లె వెంకట్ రెడ్డి



**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య )**

రెడ్డి జాగృతి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ మండలం రాములబండ గ్రామానికి చెందిన పల్లె వెంకట్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నిత్య యోగా సాధకుల ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నిత్య యోగా సాధకులు.. రెడ్డి జాగృతి బలోపేతానికి ఆయన తనవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిత్య యోగా సాధకులు కంది బజరంగ్ ప్రసాద్, నరేందర్, పోగుల రమేష్, కారింగ్ శ్రీనివాస్, కారింగ్ వెంకట్ పాల్గొన్నారు.

## వేపచెట్టు నరికివేతపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**ఆలేరు, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):**



ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో పోలీస్ స్టేషన్, ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వెనుక భాగంలో ఉన్న వేపచెట్టును విద్యుత్ అధికారులు నరికివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వాల్టా యాక్ట్-2004 ప్రకారం సంబంధిత అధికారులపై కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. స్థానికుల కథనం ప్రకారం.. భవనాలు, విద్యుత్ లైన్లకు ఎలాంటి ఇబ్బంది లేని ప్రాంతంలో పాదచారులకు నీడనిచ్చే పెద్ద వేపచెట్టును విద్యుత్ అధికారులు నరికివేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను ట్రిమ్మింగ్ పేరుతో విచక్షణారహితంగా నరికివేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని అన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**ఆలేరు, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆలేరు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి ఆలేరులోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులు, మోసపూరిత వెబ్‌సైట్లు, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ప్రలోభాలకు స్పందించవద్దని సూచించారు. ఎవరితోనూ ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని, సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ భారీ నిరసన

### - కొత్త బస్టాండ్ వద్ద టైర్లు దగ్ధం



**సూర్యాపేట, బ్యూరో అక్టోబర్ 07:(వార్త వేదిక సూర్య)**

కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను అరెస్ట్ చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యల సూచనలతో నియోజకవర్గ అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో టైర్లు దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభినయ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతుందని రాహుల్ గాంధీ మొదటి నుండి చెబుతున్నా ఎవరూ పట్టించుకోలేదని, నేడు సీఈసీ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరుతో అది తేటతెల్లమైందన్నారు. కమిషన్ లోని మిగతా ఇద్దరు సభ్యుల తీర్మానం లేకుండా జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ కు మద్దతుగా ఉండే సామాజిక వర్గాల ఓట్లను తొలగించేందుకు భారీ కుట్ర చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జ్ఞానేష్ కుమార్ ను విధుల నుండి తొలగించి అరెస్ట్ చేసి ఓటు చోరీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, అంజద్ అలీ, జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు నాగుల వాసు, భానోతు సైదులు నాయక్, నాయకులు అక్కినపల్లి జానయ్య, గడ్డం వెంకన్న, ఇశ్రార్ అహ్మద్, రుద్రంగి రవి, నరేందర్ నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి నేత, దంతాల సాయి నవీన్, సాజిత్ ఖాన్, గుణగంటి సైదులు, జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బాణాల పవన్, కో-ఆర్డినేటర్ వినయ్, మండల అధ్యక్షులు అనిల్ మల్లేపాక, దంతాల నవీన్, ఉపాధ్యక్షులు కప్పల మహేష్, నాయకులు లక్ష్మణ్, రఫీ, ఆదిల్, భార్గవ్, శివ, భారత్, అభి, అనిల్, సుహాస్, మహేష్, పండు, రమేష్, శేఖర్, చిన్నబాబు, ఇస్రర్ అహ్మద్,పగిళ్ల మల్లారెడ్డి,షాదం దామోదర్ రెడ్డి, బద్దం మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించాలి

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య )**



ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకున్న నిరుద్యోగ యువతీ యువకులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో పోటీ పరీక్షలకు సిద్ధమై లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సందర్శించి పరిశీలించారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో మాట్లాడి ఉద్యోగ సాధనకు అవసరమైన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే లక్ష్యంపై పూర్తి దృష్టి సారించడంతో పాటు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. శిక్షణలో బోధించే అంశాలను శ్రద్ధగా నేర్చుకోవడంతో పాటు ప్రతిరోజూ స్వయంగా చదువుకునేందుకు సమయం కేటాయించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సహకారంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు అవసరమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తున్న జిల్లా కలెక్టర్‌కు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో సుమారు 350 మంది యువతీ యువకులకు 45 రోజుల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. రాత పరీక్షలతో పాటు ఉద్యోగ ఎంపిక ప్రక్రియలోని వివిధ దశలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు సమగ్రంగా సిద్ధం కావాలని సూచించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదవడం, గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం, నమూనా పరీక్షలు రాయడం, సమయ పాలన పాటించడం విజయానికి కీలకమన్నారు.శిక్షణ సమయంలో ఎదురయ్యే సందేహాలను వెంటనే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలని, లక్ష్య సాధనకు ఆటంకం కలిగించే అనవసర విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే ఉపయోగించాలన్నారు. ఉద్యోగ ఎంపికలో శారీరక దృఢత్వం కూడా కీలకమని, ప్రతిరోజూ వ్యాయామం, పరుగు వంటి శారీరక సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. “ఈ 45 రోజుల ఉచిత శిక్షణను ఒక మంచి అవకాశంగా భావించి పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే సంకల్పంతో ముందుకు సాగాలి” అని ఎస్పీ యువతకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ శిక్షణ తరగతులను పరిశీలించి అభ్యర్థులతో మాట్లాడారు. శిక్షణలో అందుతున్న బోధన, అభ్యర్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, శిక్షణా విధానం తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీటీసీ డీఎస్పీ నగేష్, ఎస్‌బీ సీఐ నాగరాజు, సీఐ కరుణాకర్, ఆర్ఐలు సంతోష్, హరిబాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, శిక్షణ పొందుతున్న సుమారు 350 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రూ.8,667 మద్దతు ధర.. అక్రమ వసూళ్లపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య )**



ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తి కొనుగోలు చేసేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మార్కెటింగ్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. 2026–27 పత్తి కొనుగోళ్లపై బుధవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో సుమారు 5,93,795 ఎకరాల్లో పత్తి సాగు కాగా, 3,56,257 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనికి అనుగుణంగా కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 26 జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు జరగనుండగా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి క్వింటాలుకు రూ.8,667 మద్దతు ధర ప్రకటించిందని, 8 శాతం వరకు తేమ ఉన్న పత్తికి ఈ ధర వర్తిస్తుందని తెలిపారు.పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్, నాణ్యత ప్రమాణాలు, కొనుగోలు కేంద్రాల వివరాలు, కొనుగోలు రోజులు, సెలవు రోజులపై వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నెల రోజుల షెడ్యూల్, మద్దతు ధర, తేమశాతం తదితర వివరాలను ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, అవసరమైతే రాత్రి బసకు వసతి, మైక్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద పోలీస్ పికెటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పత్తి విక్రయించిన రైతులకు తక్షణమే చెల్లింపులు జరిగేలా సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.పత్తి కొనుగోళ్లు పూర్తయ్యే వరకు మార్కెటింగ్ శాఖ కార్యదర్శులు, సిబ్బందికి సెలవులు మంజూరు చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు నాణ్యత ప్రమాణాలు, కపాస్ కిసాన్ యాప్‌పై ఈ నెల 8న వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇవ్వాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. తేమను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, ప్రమాణాలకు అనుగుణంగా పత్తిని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### ట్రాన్స్‌పోర్ట్ పేరుతో వసూళ్లు చేస్తే కఠిన చర్యలు

డిండి, చారగొండ ప్రాంతాల్లో ట్రాన్స్‌పోర్ట్ పేరుతో కొందరు స్థానికులు డబ్బులు వసూలు చేస్తున్నారని జిన్నింగ్ మిల్లుల యజమానులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. మిల్లర్లు, వాహనదారులు, రైతుల నుంచి ట్రాన్స్‌పోర్ట్ పేరుతో ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహించి నివేదిక ఇవ్వాలని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పత్తి కొనుగోలు కేంద్రానికి స్థానిక తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, పోలీస్ ఎస్ఐ, మార్కెటింగ్ కార్యదర్శి, సీసీఐ ప్రతినిధి, రైతుల తరపున ఒకరితో స్థానిక కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు రోజుల్లోగా ఆయా కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి రైతులకు కపాస్ కిసాన్ యాప్, పత్తి నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్, సీసీఐ అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ దిలీప్, మార్కెటింగ్ శాఖ ఏడీ ఛాయాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ, ఫైర్, ట్రాన్స్‌పోర్ట్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### పౌరులుగా తీర్చిదిద్దేది టీచర్లే:

## ప్రభుత్వ విప్ బీర్ల

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):**

విద్యార్థులకు విద్యాబుద్ధులు, క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పి వారిని భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. యాదగిరిగుట్టలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ‘ఆచార్య దేవోభవ’ కార్యక్రమానికి బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లాలోని ఉత్తమ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ‘ఆచార్య దేవోభవ’ పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. తన ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, నైతిక విలువలే తనను నేడు ఎమ్మెల్యే స్థాయికి తీసుకొచ్చాయని గుర్తుచేశారు. ఉపాధ్యాయ వృత్తిలో స్వార్థానికి తావులేదని, తమ సొంత పిల్లల భవిష్యత్తు కంటే ఎక్కువ శ్రద్ధతో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని కొనియాడారు. తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే, వారిని విద్యావంతులుగా, ప్రయోజకులుగా తీర్చిదిద్ది సమాజానికి వెలుగునిచ్చేది గురువులేనని అన్నారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా సంతోషించేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. వైద్యులకు పేరు ముందు ‘డాక్టర్’ అనే గౌరవ హోదా ఉన్నట్లే, ఉపాధ్యాయులకు పేరు ముందు ‘టీచర్’ అనే గౌరవ హోదా కల్పించే విధానాన్ని కర్ణాటకలో అమలు చేస్తున్నారని



తెలిపారు. తెలంగాణలోనూ ఇలాంటి గౌరవాన్ని ఉపాధ్యాయులకు కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అమలుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువత చెడు వ్యసనాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల న్యాయపరమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి వాణీ భరత్‌గౌడ్, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, బూడిద మధు, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ సలాం, ట్రస్మా ప్రతినిధులు,పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENARALNEWES
గురువారం 8 అక్టోబర్ 2026

# అప్రమత్తతే ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట

### భారీ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య )




రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారుల అప్రమత్తతే కీలకమని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. డ్రైవర్ల ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు సరిగా ఉండటం రహదారి భద్రతకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, సర్వేజన ఫౌండేషన్ సహకారంతో చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద జాతీయ రహదారి–65 పై ప్రయాణించే భారీ వాహనాలు, లారీ డ్రైవర్ల కోసం బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, చూపులో లోపాలు గుర్తించిన వారికి వైద్యుల సూచనల మేరకు ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారీ వాహనాల డ్రైవర్లు ఎక్కువ దూరం, ఎక్కువ సమయం ప్రయాణిస్తుండటంతో కంటి అలసట, చూపు మందగించడం, నిద్రలేమి, శారీరక అలసట వంటి సమస్యలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందన్నారు. డ్రైవర్లు కంటి చూపును క్రమం తప్పకుండా పరీక్షించుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

### డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై అవగాహన

రోడ్డు ప్రమాదాల నివారణలో డిఫెన్సివ్ డ్రైవింగ్ కీలకమని ఎస్పీ తెలిపారు. ఇతర వాహనదారుల పొరపాట్లను ముందుగానే ఊహించి ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం, వాహనం వేగాన్ని నియంత్రించడం, సురక్షిత దూరం పాటించడం, అవసరమైనప్పుడు బ్రేకులు వేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డ్రైవర్ తన వాహనంతో పాటు చుట్టుపక్కల వాహనాలు, పాదచారులు, రహదారి పరిస్థితులు, మలుపులు, ప్రమాదకర ప్రాంతాలను నిరంతరం గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. రాత్రి వేళల్లో జాతీయ రహదారులపై భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని, అలసటగా అనిపించినప్పుడు వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో నిలిపి విశ్రాంతి తీసుకున్న తర్వాతే ప్రయాణాన్ని కొనసాగించాలని ఎస్పీ సూచించారు.

### హెల్మెట్‌తో ప్రాణ రక్షణ

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ తెలిపారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది ప్రాణాలు కోల్పోయారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు హెల్మెట్ ధరించకపోవడం కారణంగా 32 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ కేవలం ట్రాఫిక్ నిబంధన కాదని, ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారుల బాధ్యతతో పాటు రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరి అప్రమత్తత అవసరమని ఎస్పీ అన్నారు. రహదారిపై చేసే చిన్న తప్పిదం మనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. జాతీయ రహదారి–65 పై నిరంతరం ప్రయాణించే భారీ వాహనాల డ్రైవర్ల కోసం నిర్వహించిన కంటి వైద్య శిబిరం ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ నాగరాజు, ఎస్ఐలు వెంకట్ రెడ్డి, విష్ణు, డీటీఆర్బీ రిటైర్డ్ సీఐ అంజయ్య, స్థానిక సర్పంచ్ బొంత చంద్రారెడ్డి, సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రదీప్, పోలీస్, వైద్య సిబ్బంది, లారీ అసోసియేషన్ సభ్యులు, భారీ వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ రోడ్డుపై ప్రమాదాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

### వైఎస్సార్ స్టాచ్యూ నుంచి మెడికల్ కళాశాల వరకు డివైడర్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య )



నల్గొండ పట్టణంలోని సాగర్ రోడ్డులో వైఎస్సార్ స్టాచ్యూ నుంచి మెడికల్ కళాశాల వరకు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ముఖ్యంగా భాగ్యనగర్ కాలనీ సమీపంలో వాహనాలు అతివేగంగా ప్రయాణిస్తుండటంతో ప్రమాదాల ముప్పు పెరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం భాగ్యనగర్ కాలనీ సమీపంలో అతివేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొట్టిన ఘటనలో పిల్లలు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఈ మార్గంలో గతంలోనూ పలుమార్లు ప్రమాదాలు జరిగాయని, కొందరు ప్రాణాలు కోల్పోగా మరికొందరు గాయాలతో శాశ్వత వైకల్యానికి గురైన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయడంతో పాటు రాత్రివేళల్లో సరైన వెలుతురు ఉండేలా వీధి దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

## తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి

ఆలేరు, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):



రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ పేరును పట్టభద్రుల ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఆలేరు పట్టణ జనరల్ సెక్రటరీ కుండె సంపత్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. అర్హత కలిగిన పట్టభద్రులు ఎలాంటి ఆలస్యం చేయకుండా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. తాను ఇప్పటికే ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకున్నానని, అర్హత కలిగిన పట్టభద్రులు కూడా వెంటనే తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2023 సంవత్సరం నాటికి లేదా అంతకుముందు డిగ్రీ పూర్తి చేసిన అర్హత కలిగిన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, నవంబర్ 6వ తేదీ చివరి గడువు అని కుండె సంపత్ పేర్కొన్నారు.

## మోటకొండూరులో రెండు రోడ్డు ప్రమాదాలు

### బైకులు ఢీకొని నలుగురికి గాయాలు

### తీవ్రంగా నిరాశపరిచిన 108.. ఆలస్యంగా అంబులెన్స్ వాహనాల సంఖ్య పెంచాలని స్థానికుల డిమాండ్

మోటకొండూరు అక్టోబర్ 7 (ప్రజా వాయిస్):-

మోటకొండూరు మండలంలో బుధవారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలయ్యాయి. ముత్తిరెడ్డిగూడెం లక్ష్మీ వైన్స్ ఆవరణ వద్ద రెండు బైకులు ఎదురెదురుగా బలంగా ఢీకొనడంతో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కి సమాచారం ఇచ్చినా, అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకోవడం తీవ్ర ఆలస్యమైంది. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతూ క్షతగాత్రులు రోడ్డుపైనే నరకయాతన అనుభవించారు. గోల్డెన్ అవర్‌లో వైద్యం అందకపోతే ప్రాణాలు గాల్లో కలిసే ప్రమాదం ఉందని, అంబులెన్సుల కొరతతో అమాయకుల ప్రాణాలు పోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయాల్లో ఆదుకోవాల్సిన 108 సేవలు ఇలా జాప్యం కావడం దారుణమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి అంబులెన్సుల సంఖ్యను పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అనంతరం గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు.

### కాటేపల్లి వంతెన వద్ద కారు, బొలెరో వాహనాల ఢీ తప్పిన పెను ప్రమాదం

మరోవైపు.. కాటేపల్లి వంతెన వద్ద కారు, బొలెరో వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో రెండు వాహనాలు ముందుభాగం ధ్వంసం కాగా, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కారును ఆత్మకూరుకు చెందిన మజ్జిగ నరేష్, బొలెరోను సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎండీ సమద్ ఖురేషీ నడుపుతున్నట్లు గుర్తించారు. ఈ రెండు ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెత్త కుప్పల మధ్య బతుకులు..!



### చందనపల్లి డంపింగ్ యార్డుతో పరిసర గ్రామాల అవస్థలు

### ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య )

చందనపల్లి గ్రామ శివారులోని డంపింగ్ యార్డు సమస్య పరిసర గ్రామాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. నల్లగొండ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి తరలిస్తున్న చెత్తతో డంపింగ్ యార్డులో భారీగా వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. తాజాగా అక్కడ తీసిన ఫొటోలు, వీడియోల్లో చెత్త గుట్టల మధ్య నుంచి పొగలు వెలువడుతూ, పరిసర ప్రాంతమంతా పొగమంచులా కమ్ముకున్న దృశ్యాలు కనిపించాయి. అయితే చెత్త గుట్టల పరిమాణం భారీగా ఉండటంతో సమస్యకు తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం అవసరమని స్థానికులు కోరుతున్నారు. డంపింగ్ యార్డు కారణంగా పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, పొగ, కాలుష్య సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికుడు లతీఫ్, రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తను తగలబెట్టడం వల్ల వెలువడే పొగతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఖాజీ రామారం, చందనపల్లి, పాజ్జూరు, సూరారం, శేషమ్మగూడెం తదితర గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా డంపింగ్ యార్డు నిర్వహణకు సంబంధించి కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, పర్యావరణ నిబంధనల అమలు, భూగర్భ జలాలు, సమీప చెరువుల నీటి నాణ్యతపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "చెత్తను ఇక్కడ వేయడం, అప్పుడప్పుడు నీళ్లు చల్లడం మాత్రమే పరిష్కారం కాదు. మా గ్రామాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణాన్ని కాపాడేందుకు డంపింగ్ యార్డుపై శాశ్వత పరిష్కారం చూపాలి" అని లతీఫ్, రమేష్ లు కోరారు. సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించకపోతే పరిసర గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. తమ డిమాండ్లపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని కోరారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం..

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సమీక్ష సమావేశంలో ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన డ్రగ్స్ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఎన్ని కేసులు నమోదయ్యాయి, మాదక ద్రవ్యాలు ఏమైనా పట్టుబడ్డాయా అనే అంశాలపై ఆరా తీశారు. జిల్లాలోని పరిశ్రమలు, కంపెనీలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ పనిచేసే కార్మికులపై నిఘా ఉంచాలని సూచించారు. యువత మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి తుక్యా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట

## ఫార్మారత్న అవార్డుకు మోత్కూరు వాసి ఎంపిక

మోత్కూరు, అక్టోబర్ 7 ( వార్త వేదిక సూర్య):

మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన ప్రొఫెసర్ అక్కినపల్లి రఘురాం రావు ప్రతిష్టాత్మక 'ఫార్మా రత్న' అవార్డు సన్మాన కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని భారత ఫార్మసీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. రఘురాంరావు ప్రస్తుతం నల్లగొండ లోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఫార్మసీ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఫార్మసీ విద్యారంగంలో అందించిన విశిష్ట సేవలు, అంకితభావం, అత్యుత్తమ సేవలను గుర్తించిన ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆయనను ఈ సన్మానానికి ఎంపిక చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు.ఈ నెల 27న ఢిల్లీలో నిర్వహించనున్న 'ఫార్మా రత్న' సన్మాన కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానం అందినట్లు రఘురాం రావు వెల్లడించారు.

## ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేయాలి

అడ్డగూడూర్, అక్టోబర్ 7(వార్త వేదిక సూర్య)

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఫ్రీజింగ్ లో ఉన్న రెండో విడత.దళిత బంధు డబ్బులను ఇప్పించే బాధ్యత నాది అన్న హామీని ఎమ్మెల్యే నిలబెట్టుకోవాలని దళిత బంధు లబ్ధిదారులు కోరుతున్నారు. అడ్డగూడూర్ మరియు మోత్కూర్ మండలాల రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు కలిసి మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవనీయులు మందుల సామేలు గారిని కలిసి రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని కోరుతూ, మాకు గత ప్రభుత్వం ఏదైతే దళిత బంధు పథకం కింద 2023 లో మూడు లక్షల రూపాయలను లబ్ధిదారుల ఎకౌంట్లోలలో జమ చేసింది. మిగిలిన ఏడు లక్షల రూపాయలను జమ చేసి నిధులను విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిపోయింది. వెంటనే ప్రభుత్వం మారడం, దళిత బంధు పథకం అకౌంటు ఫ్రీజులో ఉంచడం జరిగిందని వివరించారు. వెంటనే స్పందించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని నిధులు ఇప్పించే బాధ్యత నాదని మీడియా సాక్షిగా అన్న హామీని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు అమలు చేసి మోత్కూర్, అడ్డగూడూర్ మండలాల 254 మంది దళిత కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలని దళిత బంధు లబ్ధిదారులు కోరుతున్నారు.

## ఆర్కే యువభారత్ ఫౌండేషన్ రూ.10 వేలు అందజేత

తుంగతుర్తి, అక్టోబరు 7 (వార్త వేదిక సూర్య) :

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని జానకీపురం ప్రాథమిక పాఠశాలలో విద్యా వాలంటీర్ జీతం కోసం ఆర్కే యువభారత్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ రూ.10 వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలతకు బుధవారం స్థానికుల చేత అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అడిగిన వెంటనే సాయం అందించిన రాము యాదవ్ కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన సంస్థ ద్వారా మరెన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.

## పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



తుంగతుర్తి, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య)

పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అడ్డగూడూరు మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ – ఖమ్మం – నల్గొండ జిల్లాల పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

యాదగిరిగుట్టలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆచార్య దేవోభవ' కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యారంగంలో విశేష సేవలు అందిస్తున్న ఉత్తమ ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులను 'ఆచార్య దేవోభవ' అవార్డులతో సత్కరించారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అయిలయ్య అభినందించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## రాజ్‌భవన్ ముట్టడి కేసులో ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి , అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య ):

రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన కేసులో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఊరట లభించింది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి సంబంధించి నమోదైన కేసు విచారణను పూర్తి చేసిన కోర్టు బుధవారం తుది తీర్పు వెలువరిస్తూ కేసును కొట్టివేసింది.

# వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

**మంథని ఫారెస్ట్ అధికారి ఎం.వి. నాయక్**

**మంథని, అక్టోబర్ -07:( వార్త వేదిక సూర్య**



వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్క పౌరుడి సమిష్టి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా అటవీ అధికారి ఆదేశాల మేరకు, బుధవారం ముత్తారం మండలం, మంథని రేంజ్ పరిధిలోని అడవిశ్రీరాం పూర్ గ్రామంలో, మంథని మరియు పెద్దపల్లి ఫారెస్ట్ రేంజ్‌లకు చెందిన అటవీ సిబ్బంది స్థానిక ముత్తారం పోలీసుల సహకారంతో సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (చుట్టుముట్టి తనిఖీ కార్యక్రమం) నిర్వహించి దాడులు చేపట్టారు. ఈ తనిఖీ కార్యక్రమంలో అధికారులు 2 వేట వలలు, 20 ఉచ్చులు, 1 ఇనుప బోను మరియు 2 కిలోల బైండింగ్ వైర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం వన్యప్రాణుల వారోత్స వాల్లో భాగంగా గ్రామస్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి. నాయక్ మాట్లాడుతూ, చెట్లను అక్రమంగా నరికి వేయడం, వన్యప్రాణులను వేటాడటం చట్టప్రకారం శిక్షార్హమైన నేరాలని హెచ్చరించారు. అటవీ వనరులు మరియు వన్యప్రాణుల సంరక్షణ లో ప్రజ లు చురుకుగా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అక్రమ వేట లేదా వన్యప్రాణుల వేటకు పాల్పడుతున్నట్లు గుర్తించిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ జూని యర్ కళాశాల, దర్యాపూ ర్‌ను సందర్శించి విద్యా ర్థులు మరియు సిబ్బందితో వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. తర్వాత అడవిశ్రీరాంపూర్ బీట్ కంపార్ట్‌ఎ ్మెంట్ నంబర్ 444లోని రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెక్కింగ్ నిర్వహి ంచారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మం థనిలో కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించి, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలో పా ల్గొన్న అధికారులు మరియు సిబ్బంది: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు,ఎం. వినయ్ నాయక్ టి. సతీష్ కుమార్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు:ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యమే మహాభాగ్యం

**ధనంకంటే ముఖ్యం ఆరోగ్యం**

**ఇరుముడి సినిమా డైరెక్టర్ శివనిర్వాణ్**

**నాగిరెడ్డిగూడలో ఆరోగ్యంపై అవగాహన**

**మొయినాబాద్ మున్సిపాలిటీ అక్టోబర్ 07 (వార్తా వేదిక సూర్య )**



ప్రజలకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమైందని ధనం కంటే విలువైనది ఆరోగ్యమేనని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గ్లోబల్లో నెంబర్ వన్ సినిమా ఇరుముడి సినిమా డైరెక్టర్ శివనిర్వాణ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ సమీపంలో గల ఆరోగ్య గ్రామంలో ఆరోగ్యంపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇరుముడి సినిమా డైరెక్టర్, ఎడిటర్ పలువురు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్ర తి ఒకరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవా లన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏ పని నైనా చేయడానికి ఉల్లాసంగా ఉత్సాహం ఉంటారన్నారు. ముఖ్యంగా ఆరోగ్యంపై అలసట వీడనాడి కాపాడుకోవాలని పేర్కొ న్నారు. ఆరోగ్య గ్రామంలో ఎంతో మంచి సల హాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా వంట పోలాల్లో ఇలాంటి కార్యక్రమం నిర్వహి ంచడం నిర్వహకులు డాక్టర్ లక్ష్మణ్ను అభినం దించా రు. ప్రతి ఒక్కరు తినే ఆహార పదార్థాల ను నా ణ్యతతో కూడిన పరిశుభ్రమైన ఆహారాన్ని తీసు కోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటార న్నారు. ఈ కార్యక్రమంలో ఇరుముడి సినిమా ఎడిటర్ ప్రవీణ పూడి, ప్రొడ్యూసర్ శ్రీనివాస్, సినీనటి మణమ్మ, ప్రొడక్షన్ మేనేజర్ వల్లి, ఆరోగ్య గ్రామ కోఆర్డినేటర్ వెంకట్ పాల్గొన్నారు

## లిటీవీఎస్ కొత్త మోడల్ ద్విచక్ర వాహనాలను లాంచింగ్ చేసిన డిఎస్పి మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్ అక్టోబర్ 7 వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో టీవీఎస్ సాయిస్ఫూర్తి మోటార్స్ లో 113 జూపిటర్ డిటి ఎస్ ఎక్స్ సి కొత్త మోడల్ ను చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోషికే వినయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐ మండల కుమార్ ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేష్ టీవీఎస్ మోటార్ కంపెనీ ప్రతినిధి ప్రశాంత్ రెడ్డి వైస్ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కౌన్సిలర్ 14వ వార్డ్ కౌన్సిలర్ ఉ డుగు జ్యోతి రమేష్ గౌడ్, 19 వార్డు కౌన్సిలర్ పిల్లల మర్రి మధుసూదన్,ఉష్కగుల నాగరాజు, చెరుకు లింగస్వామి, షోరూం యజమాన్యం పాల్గొన్నారు..... ఈ సందర్భంగా షోరూం యజమానులు మాట్లాడుతూ సాయిస్ఫూర్తి షోరూం పై మీరు చూపించే విశ్వాసం మరువ లేమని కొనియాడారు అదేవిధంగా ఇప్పుడు కొత్త వెహికల్ దసరా ,దీపావళి పండుగల సందర్భంగా అద్భుతమైన డిస్కౌంట్ లో మీ ముందుకు రావడం జరిగింది. ఈ సువర్ణ అవకాశాన్ని చౌటుప్పల్ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని వారు కోరారు.



# యాదాద్రి భువనగిరి

## నూతన బోర్లు ఏర్పాటు చేసిన పన్నూరు సర్పంచ్ మహేష్

**- జోన్-2లో కార్మికుల తాగునీటి సమస్యకు పరిష్కారం**



**పెద్దపల్లి, అక్టోబర్ -07:( వార్త వేదిక సూర్య )**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సింగరేణి జోన్-2 క్వార్టర్స్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి రెండు నూతన బోర్లు ఏర్పాటు చేశారు. సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యుల సహకారంతో ఈ పనులు చేపట్టారు. జోన్-2 క్వార్టర్స్‌లో కొంతకాలంగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మిక కుటుంబాల సమస్యను గుర్తించిన పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు బోర్ల ఏర్పాటు చర్యలు చేపట్టారు. రెండు బోర్లు అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారం కానుంది.

సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడుతూ.. కార్మిక కుటుంబాలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు వార్డు సభ్యుల సహకారంతో కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఉప సర్పంచ్ కావేటి మల్లేశ్వరి, వార్డు సభ్యులు తాండ్ర ప్రశాంత్, అరుణ, మున్ని స్వప్న వైష్ణవి, రమాదేవి, చేతి సుధాకర్, సలపాల సదానందం, తన్నీరు ప్రదీప్, కుంట విజయ్‌కుమార్, వైష్ణవి, రఘపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడి మృతి పట్ల పూర్వ విద్యార్థుల సంతాపం



**మంథని, అక్టోబర్ -07:, ( వార్త వేదిక సూర్య )**

మండలంలోని కన్నాల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సుమారు 30 సంవత్సరాల పాటు సేవలందించిన నగునూరి పాపయ్య సార్ అకాల మరణం పట్ల కన్నాల గ్రామ పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాపయ్య తన సుదీర్ఘ సేవా కాలంలో గ్రామంలోని ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని వారు గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు. బుధవారం పాపయ్య ద్వాదశ దినకర్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లిన కన్నాల గ్రామ ప్రముఖులు, పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పాపయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి, చిదురాల సురేందర్‌రెడ్డి, గాదె సంజీవ్‌రెడ్డి, ముసుకుల రమేష్‌రెడ్డి, రమణారెడ్డి, బెల్లంకొండ భూమారెడ్డి, సదానందం గౌడ్, రాములు, వెంకట్‌రెడ్డి, సందీప్, అన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, అక్టోబర్ -07: (వార్త వేదిక సూర్య )**

మంథని పట్టణం లోని గోదావరి గౌతమేశ్వర ఆలయం దగ్గరలో గల గట్టు సుశీల , పెంజూరు కట్ట కి చెందిన మున్ననూరి ఆనంద దేవి, నడివిధి లో లక్ష్మీనారాయణ ఆలయం దగ్గరలో గల చొప్పకట్ల శంకర్ రావు, ఉస్మాన్పుర కి చెందిన బాబామేసు ఎం.డి. వలి ఇటీవలే మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, ఆర్టీఏ మెంబెర్ మంథని సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శికు సన్మానం

**డిఎస్ బీ సోషల్ మీడియా టీం**

**మంథని,అక్టోబర్ -07:, ( వార్త వేదిక సూర్య )**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆశీస్సులతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ డి ఎస్ బీ సోషల్ మీడియా టీం సభ్యులు శాలువాతో సత్కరించి, మిఠాయి పంచి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా సభ్యులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయని, ఆరెల్లి కిరణ్ గౌడ్‌కు రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం అందుకు నిదర్శనమని అన్నారు.

ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ...

తనను అభినందించిన సోషల్ మీడియా టీం సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై చూపిస్తున్న ప్రేమానురాగాలు, ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు.

ఆరెల్లి కిరణ్ గౌడ్ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సభ్యులు పంచిక దేవేందర్, రేపాక



శ్రీకాంత్, కౌటం అరుణ్, బూడిద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలోచవరం ఆలయాల అభివృద్ధి కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- చైర్మన్‌గా కావేటి రవికుమార్**

**- వైస్ చైర్మన్‌గా జునగిరి సుమన్**

**మంథని, అక్టోబర్-07:, (వార్త వేదిక సూర్య )**

మంథని మండలం విలోచవరం గ్రామంలోని ప్రముఖ పురాతన దేవాలయాలైన శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయం, రామాలయం, సాయిబాబా ఆలయాల అభివృద్ధి కోసం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ ఆవరణలో గ్రామ పెద్దలు, రైతులు, భక్తుల సమక్షంలో కమిటీ ఎన్నిక నిర్వహించారుకమిటీ చైర్మన్‌గా కావేటి రవికుమార్, వైస్ చైర్మన్‌గా జునగిరి సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బీముని రాజమల్లు గౌడ్, పుట్ట సంతోష్, బోగిరి కార్తీక్, కొరవేణి మధుకర్, ఎరుకల సుధాకర్, కొండ దేవేందర్, తోటపెల్లి ప్రశాంత్, గుర్రాల సంతోష్, కౌటం రాజేష్లను ఎన్నుకున్నారు.

గ్రామంలోని పురాతన ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయాల ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని మరింత పెంపొందించే దిశగా నూతన కమిటీ కృషి చేయాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.



# విలోచవరం ఆలయాల అభివృద్ధి కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**చైర్మన్‌గా కావేటి రవికుమార్**

**వైస్ చైర్మన్‌గా జునగిరి సుమన్**

**మంథని, అక్టోబర్-07:, (వార్త వేదిక సూర్య )**

మంథని మండలం విలోచవరంగ్రామంలోని ప్రముఖ పురాతన దేవాలయాలైన శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి ఆలయం, రామాలయం, సాయిబాబా ఆలయాల అభివృద్ధి కోసం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ ఆవరణలో గ్రామ పెద్దలు, రైతులు, భక్తుల సమక్షంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు.

కమిటీ చైర్మన్‌గా కావేటి రవికుమార్, వైస్ చైర్మన్‌గా జునగిరి సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బీముని రాజమల్లు గౌడ్, పుట్ట సంతోష్, బోగిరి కార్తీక్, కొరవేణి మధుకర్, ఎరుకల సుధాకర్, కొండ దేవేందర్, తోటపెల్లి ప్రశాంత్, గుర్రాల సంతోష్, కౌటం రాజేష్లను ఎన్నుకున్నారు. గ్రామంలోని పురాతన ఆలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయాల ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని మరింత పెంపొందించే దిశగా నూతన కమిటీ కృషి చేయాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.



# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల



**సికింద్రాబాద్, అక్టోబర్ 07(వార్త వేదిక సూర్య)**

సీతాఫలమండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు హెల్ప్ డెస్క్ వద్ద మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా ఈసారి మళ్లీ ఓటరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరి ఓటు కీలకమని, అర్హులైన గ్రాడ్యుయేట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నమోదు చేసుకునేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రాడ్యుయేట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డా. సామల హేమ కోరారు.

# రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంగారెడ్డి లో జగ్గారెడ్డి, నిర్మల దీక్ష

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్ చేపట్టిన పోరాటానికి మద్దతుగా దీక్షకు నిర్ణయంలి**

**సంగారెడ్డిలోని ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలతో జగ్గారెడ్డి, నిర్మల సంఘీభావ దీక్షలి**

**రాత్రి 10 గంటల నుండి దీక్ష ను ప్రారంభించిన జగ్గారెడ్డి, నిర్మలలి**

**రాహుల్ గాంధీ పోరాటం కొనసాగినంత కాలం మా దీక్ష కొనసాగుతుంది: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**






**సంగారెడ్డి అక్టోబర్ 07 (వార్త వేదిక సూర్య)**

దేశ ప్రజల ఓటు హక్కును, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఆయన సతీమణి నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ వ్యవహారశైలిపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ బలపడిన రాష్ట్రాల్లో ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మార్చుకుని అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ సహకారంతోనే బీజేపీ మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని, ఈ అంశంపై రాహుల్ గాంధీ అనేక సందర్భాల్లో ప్రశ్నలు లేవనెత్తారని పేర్కొన్నారు “ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ రాజకీయ పోరాటం కాదు.. దేశ ప్రజల ఓటు హక్కును కాపాడే రాజకీయ యుద్ధం. దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ రోడ్డుపై కూర్చొని పోరాడుతున్నారు” అని జగ్గారెడ్డి అన్నారు. ా×= ప్రక్రియలోనూ ఎన్నికల కమిషన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ఓటర్ల జాబితాల విషయంలో తలెత్తుతున్న వివాదాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందన్నారు. దేశ ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేస్తున్న ఆరోపణలను ప్రస్తావించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని జగ్గారెడ్డి తెలిపారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష నేతలను పోలీసులు అడ్డుకోవడం, అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన ఖండించారు “రాహుల్ గాంధీ పోరాటం చేసినన్ని రోజులు సంగారెడ్డిలో మేము కూడా దీక్ష కొనసాగిస్తాం. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు మద్దతుగా మా పోరాటం కొనసాగుతుంది” అని స్పష్టం చేశారు. దేశంలో స్వతంత్ర ఎన్నికల వ్యవస్థకు పునాదులు పడిన కాలం నుంచి నెహ్రూ--గాంధీ కుటుంబం ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారని, సోనియా గాంధీ సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో సేవలందించారని గుర్తుచేశారు. “త్యాగాల చరిత్ర ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు దేశ ప్రజల ఓటు హక్కు కోసం పోరాడుతున్నారు. ఆయన పోరాటానికి ప్రజలంతా స్వచ్ఛందంగా మద్దతుగా నిలవాలి” అని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. దీక్షలో నిర్మల జగ్గారెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు.




# మోదీ 25 ఏళ్ల ప్రజా సేవకు కృతజ్ఞతగా సేవా జ్యోతి ర్యాలీ

**- బండ్లగూడ జాగీర్‌లో ఘనంగా వికసిత్ భారత్ సంకల్ప సభ**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవకు కృతజ్ఞతలు తెలుపుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా సేవా జ్యోతి ర్యాలీ--వికసిత్ భారత్ సంకల్ప సభను బుధవారం కాళీమందిర్‌లోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అర్వింద్, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానం దేశ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు అంకితమైందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ వేదికపై బలమైన శక్తిగా ఎదుగుతోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సేవా ప్రస్థానానికి కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించిన సేవా జ్యోతి ర్యాలీ--వికసిత్ భారత్ సంకల్ప సభలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సేవా సంకల్పంతో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి, అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మమతా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, వై. శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్, బుర్ర అభినయ్, బండ్లగూడ జాగీర్ బీజేపీ అధ్యక్షుడు కొండే మహేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు నరేష్ యాదవ్, స్వర్ణలత--భీమార్జున రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్, మహాలింగం, మల్లారెడ్డి, పవన్ సాయి, ఎస్. శ్రీనివాస్, నాగరాజు తదితరులతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, మున్సిపాలిటీ, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువమోర్చా, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# డాక్టర్ పవిత్ర వాణికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 07, ( వార్త వేదిక సూర్య ) :**

గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానాన్ని పద్మశాలి సామాజిక వర్గానికి కేటాయించాలని పద్మశాలి మహిళా సంఘం కోరింది. ఈ మేరకు బుధవారం కార్వాన్‌లోని మార్కండేయ భవన్‌లో పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు సిద్ధాల లావణ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధాల లావణ్య మాట్లాడుతూ.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాలు రాజకీయాలకు అతీతంగా కళలు, సాహిత్యం, సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో డాక్టర్ పవిత్ర వాణి ఎమ్మెల్సీ పదవికి అర్హురాలని పేర్కొన్నారు. వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ట్రస్టీగా డాక్టర్ పవిత్ర వాణి వైద్య సేవలతో పాటు పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పేద పద్మశాలి విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందించడంతో పాటు పద్మశాలి హాస్టల్‌లో విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నారని వివరించారు. స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, సేవలను కొనసాగిస్తున్న పవిత్ర వాణి అభ్యర్థిత్వాన్ని పరిశీలించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. గతంలో పీవీ నరసింహారావు సేవలను గుర్తిస్తూ ఆయన కుమార్తె సురభి వాణికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించిన విషయాన్ని ప్రస్తావించారు. అదే విధంగా కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తిస్తూ ఆయన కుటుంబానికి చెందిన పవిత్ర వాణికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి అమృత్వార్ స్వప్న, ఉపాధ్యక్షురాలు జట్ల గాయత్రి, కార్యదర్శులు బండి కవిత, గాయత్రి, బాలమణి, మౌనిక, వాణి, ఉమారాణి, శోభ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజం

**మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక**



**సికింద్రాబాద్, అక్టోబర్ 07(వార్త వేదిక సూర్య)**

పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన సమాజమని మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. కుమ్మరిగూడలోని అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ ఉత్సవాల్లో భాగంగా గర్భిణీ మహిళలు, చిన్నారుల తల్లులకు పోషకాహార విలువలపై అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యానికి అవసరమైన సమతుల్య ఆహారం, పోషక విలువల గురించి వివరించారు. అనంతరం గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు సామూహిక అన్నప్రాశన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వప్న, సూపర్‌వైజర్ సంధ్య మాధురి, సోషల్ వర్కర్ సంగీత, కుమ్మరిగూడ జీపీఎస్ టీచర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హత కలిగిన గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలి

**బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్**

**సికింద్రాబాద్, అక్టోబర్ 07 (వార్త వేదిక సూర్య)**

ప్రతి అర్హత కలిగిన గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు కావాలని బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మంద జగన్ తెలిపారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఓటరుగా నమోదు చేసుకోవడం మాత్రమే కాకుండా, ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తుల్లో అర్హత ఉన్న గ్రాడ్యుయేట్లకు కూడా ఓటరు నమోదు ప్రాధాన్యతను తెలియజేయాలని అన్నారు.



# అంగన్వాడీ అభ్యర్థులకు చివరి అవకాశం

**- సర్టిఫికెట్ల సమర్పణకు అక్టోబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు గడువు**

**రాజేంద్రనగర్, అక్టోంబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

అంగన్వాడీ టీచర్ల నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల సమర్పణకు అధికారులు అదనపు అవకాశం కల్పించారు. గతంలో నిర్ణయించిన గడువులో సంబంధిత ప్రాజెక్టు కార్యాలయాలకు హాజరైనప్పటికీ నివాస ధ్రువీకరణ పత్రాలు, ఇతర అవసరమైన పత్రాలు సమర్పించని అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అక్టోబర్ 8 నుంచి 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత సమగ్ర శిశు అభివృద్ధి సేవల ప్రాజెక్టు కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించాలి. నిర్ణీత గడువు దాటిన తర్వాత ఎలాంటి అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని చివరి అవకాశంగా భావించి, గడువులోపు అన్ని ధ్రువపత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

# జగిత్యాలకు మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు మంజూరు హర్షం

**బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు బార్ అసోసియేషన్ చాలు అందజేసే అభినందనలు తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు**

**జగిత్యాల: అక్టోబర్ 7 వార్తా వేదిక సూర్య.** జగిత్యాల జిల్లా కేంద్రంలో మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా జగిత్యాల ఎమ్మెల్యేను డా. సంజయ్ కుమార్ కలిసి జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా కేంద్రంలో న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మూడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయించడం అభినందనీయమని అన్నారు. న్యాయవాదులు, కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా అదనపు కోర్టు అవసరాల దృష్ట్యా తాత్కాలిక కోర్టు భవనాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను కోరారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే సీనియర్ న్యాయవాది కొలుగూరి దామోదర్ రావును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా నియమించినందుకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌కు బార్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్యా,ప్రధాన కార్యదర్శి ఆందే మారుతి, పీపీ బిట్ల నర్సయ్య, పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు,బుసరపు శ్రీనివాస్ గౌడ్,రాచకొండ శ్రీ రాములు, సాయిల్ల మురళి, నరేందర్,జంగిలి మల్లికార్జున్ జాయింట్ సెక్రటరీ బెజ్జరపు ప్రవీణ్, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.







# రంగారెడ్డి



## కంచరకుంట్ల కాలనీ కమ్యూనిటీ స్థలాన్ని కాపాడాలంటూ కాలనీ వాసుల నిరసన

చౌటుప్పల్: వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని 12 వ వార్డు లోని కంచరకుంట్ల కాలనీకి సంబంధించిన కమ్యూనిటీ స్థలాన్ని కబ్జా ప్రయత్నాల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ 12వ వార్డులోని కంచరకుంట్ల కాలనీలో సుమారు 800 గజాల స్థలం కమ్యూనిటీ హాల్ కోసం కేటాయించారని కాలనీ వాసులు తెలిపారు.

కాలనీ అధ్యక్షుడు కోనేటి నరసింహ మాట్లాడుతూ.. 2003 లో 30 ప్లాట్స్ తో ఏర్పాటైన వెంకట్ రెడ్డి వెంచర్‌కు 2025 లో 31 , 32, 33, 34 నంబర్లతో కొత్త ప్లాట్లను జత చేసిన లే అవుట్ ా=ూ కి సమర్పించి, సుమారు 800 గజాల స్థలానికి డాక్యుమెంట్స్ సృష్టించారని ఆరోపించారు. అసలు వెంచర్‌కు సుమారు 150 నుంచి 200 మీటర్ల దూరంలో ఉన్న కాలనీ కమ్యూనిటీ స్థలాన్ని ఆ వెంచర్‌లో భాగంగా చూపించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. 2017లో కాలనీ ముఖద్వారం ఏర్పాటు సమయంలో కమ్యూనిటీ హాల్ కోసం స్థలాన్ని కాలనీ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచరకుంట్ల సత్తిరెడ్డి విరాళంగా ఇచ్చారని కాలనీ వాసులు తెలిపారు. 2020- 2025 కాలం లో పాత వ్యవసాయ బావిని పూడ్చి, చదును చేసి సుమారు 800 గజాల స్థలాన్ని కాలనీ అవసరాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.

ఇటీవల రాత్రి సమయంలో కంచరకుంట్ల రామ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి తన అనుచరులతో కాలనీలోకి వచ్చి కాలనీ వాళ్ళు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారని, అడ్డుకున్న కాలనీ వాసులు, మహిళలతో దుర్భాషలాడుతూ భయాందోళనలకు గురిచేశారని ఆరోపించారు. ఈ ఘటనపై ఎస్ఐ, డీఎస్పీ కి ఫిర్యాదు చేసి, ధ్వంసమైన సీసీ కెమెరాలను అధికారులకు చూపించినట్లు తెలిపారు.కమ్యూనిటీ స్థలాన్ని రక్షించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, డీఎస్పీ, మున్సిపల్ అధికారులు, చైర్మన్‌ను కాలనీ వాసులు కోరారు.ఈ కార్యక్రమం లో కోనేటి నర్సింహ చెరుకు వెంకటేష్, ముత్యాలు , మహేందర్ ,లక్ష్మి నారాయణ , అంజయ్య , జలంధర్ శ్రీ లక్ష్మారెడ్డి కృష్ణారెడ్డి వెంకట్ రెడ్డి నరసింహ, జంగయ్య చారి , శ్రీకాంత్ శ్రీ, యాదమ్మ , సుజాత , కమలమ్మ , సిరియాల , కాలనీ వాసులు పాల్గొన్నారు

## తాండాల అభివృద్ధికి రహదారులే కీలకం..

### రూ.1.06 కోట్లతో ఎల్లంబాయి తాండా--కొత్త తాండా బీటీ రోడ్డు పనులకు శ్రీకారం..

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం..

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):



గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తాండాల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తాండాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడంలో భాగంగా ఎల్లంబాయి తాండా నుంచి కొత్త తాండా వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.

మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ఈ రహదారి నిర్మాణానికి ఎస్టీఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.1.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు బుధవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రహదారి సౌకర్యం మెరుగుపడితే తాండాల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం తదితర రంగాల్లో కూడా ప్రయోజనం కలుగుతుందన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారుల పరిస్థితి కారణంగా ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని, నిర్ణీత ప్రమాణాల ప్రకారం పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. తాండాలు, గ్రామాల మధ్య రహదారి అనుసంధానం మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.పి. వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వి. మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు చెన్నయ్య, సర్పంచులు సతీష్, బొట్టు శ్రీను, లింగం నాయక్, ఉప సర్పంచ్ నీలిబాయి రాజు, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, వాల్దాస్ ప్రతాప్ గౌడ్, జె. వెంకటయ్య, యాదిరెడ్డి, చందర్ నాయక్, ఖలీం, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలం కావత్ పుస్తక విష్కరణ



చౌటుప్పల్ అక్టోబర్ 7 వార్తా వేదిక సూర్య

మాజీ విద్యార్థి నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు అడ్వకేట్ కట్టెల లింగస్వామి రచించిన కలం కవాతు పుస్తకావిష్కరణ కార్యక్రమం బి ఆర్ కే కన్వెన్షన్ హాల్ పాత నవోదయ సినిమా హాల్లో బుధవారం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుడు ఉప్పు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రచయిత కవి ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాసిం, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే శ్రీనివాసు పాల్గొనగా వివిధ సంఘాల ప్రతినిధులు నాయకులు బచ్చన గోని గాలయ్య జిల్లా యాదయ్య బోరం ప్రకాష్ రెడ్డి తాడూరి పరమేష్ బాతరాజు సత్యం బోయ రామచంద్రం లింగస్వామి మల్లేష్ చిలక రాజు,సంజీవ, కొండూరు వెంకటేశం, తిగుళ్ల శ్రీనివాస్ కార్తీక్ గౌడ్, చింతల సాయిలు ఎండి ఖయ్యూం, తడక మోహన్, కాకి సుందర్ వివిధ కళాశాలల ప్రతినిధులు విష్ణుకుమార్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ శేఖర్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు వివిధ సంఘాల ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి జరిగినటువంటి అనేక విషయాల మీద అద్భుతమైనటువంటి అంశాలతో అక్షరాలను ఒక దగ్గర చేర్చి ఒక పుస్తకంగా తీసుకువచ్చిన కట్టెల లింగస్వామి కి అభినందనలు తెలిపారు . ఈ ప్రాంతం పోరాట నేపథ్యం ఉన్నదని సర్వేలు సంస్థను నారాయణపురం చౌటుప్పల్ తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి నేడు సాహిత్యంలో కూడా మొదటి అడుగు వేయడం అభినందనీయమని ఈ ప్రాంతంలోని ఇంకా అనేక సమస్యల మీద కవితలు పుస్తకాలు రావాలని ఆకాంక్షించారు. కవి తన బతుకును ఆవిష్కరించడం తోపాటు ప్రజల బతుకులను కూడా ఈ పుస్తకంలో ఆవిష్కరింప చేసిన ప్రయత్నం చాలా గొప్పదని ఈ సందర్భంగా కొనియాడారు. విద్యార్థిగా అధ్యాపకునిగా రచయితగా ఇంకా మరింత ముందు కొనసాగాలని ఆకాంక్షించారు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ స్థానికంగా ఉన్నటువంటి నిరుద్యోగం కాలుష్యం మీద విద్యార్థులు





యువత స్పందించేలా చైతన్యం అయ్యే విధంగా పుస్తక రచన కవితల రచన కావాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకునిగా పని చేస్తూ అధ్యాపకునిగా రచయితగా ఒక పుస్తకాన్ని ముందుకు తీసుకురావడం హర్షించదగిన విషయమని దేశంలో జరుగు తున్న టువంటి అనేక ఉద్యమాలకు ఇలాంటి పుస్తకాలు పూర్తి కావా లని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మాజీ ఏఐ ఎస ఎఫ్ నాయకులు మిత్రులు రచయితను ఘనంగా సన్మానించారు.

## మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

# స్ఫూర్తిదాయకం



\- కాసం వెంకటేశ్వర్లు

యాదాద్రి, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం దేశ సేవ, ప్రజా సంక్షేమానికి స్ఫూర్తిదాయకమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. భువనగిరిలో బుధవారం సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభ, సేవా జ్యోతి యాత్రలో ఆయన పాల్గొన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్‌తో కలిసి కాసం వెంకటేశ్వర్లు సేవా జ్యోతిని వెలిగించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారని కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. 2019, 2024 ఎన్నికల్లో ప్రజల మద్దతుతో వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక నాయకుడి విజయమే కాకుండా ప్రజల విశ్వాసానికి ప్రతీక అని అన్నారు.

**సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు**

జన్‌ధన్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ఉజ్వల యోజన, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. నోట్ల రద్దు, జీఎస్టీ అమలు, ఆర్టికల్ 370కు సంబంధించిన రాజ్యాంగ మార్పులు, అయోధ్యలో రామమందిర నిర్మాణానికి మార్గం సుగమం కావడం వంటి కీలక పరిణామాలను ప్రస్తావించారు. కరోనా సమయంలో విస్తృతంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడంతో పాటు పేదలకు ఆహార ధాన్యాలను అందించినట్లు తెలిపారు. 2023లో భారత్ జీ-20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టి న్యూఢిల్లీలో శిఖరాగ్ర సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రపంచ వేదికపై భారత ప్రాధాన్యతను చాటిందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో దేశం స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

**2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం**

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. యువతకు అవకాశాలు పెంచడం, రైతుల ఆదాయం పెంచడం, మహిళలకు మరింత సాధికారత కల్పించడం, ప్రపంచ వేదికపై భారత్ బలమైన పాత్ర పోషించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీ కార్యకర్తలు ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి దేశం, సమాజం కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు. మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం భవిష్యత్ భారత నిర్మాణానికి ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్, తుమ్మల మురళీధర్‌రెడ్డి, మాయ దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నరోత్తంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్‌గుప్తా, కాదురాచ్చయ్య, జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జడ్చర్లలో ఎర్ర సత్యం విగ్రహం ఏర్పాటు..

### అభిమానులు, ప్రజల కోరిక మేరకు నిర్ణయం: మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):

జడ్చర్ల కేంద్రంలో దివంగత మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తెలిపారు. జడ్చర్ల ప్రజలు, ఎర్ర సత్యం అభిమానుల కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎర్ర శేఖర్ మాట్లాడుతూ.. ఎర్ర సత్యం ప్రజా జీవితంలో పనిచేసిన నేతగా జడ్చర్ల ప్రాంత ప్రజలతో అనుబంధాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకునే విధంగా జడ్చర్ల కేంద్రంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజా జీవితంలో ఎర్ర సత్యం చేసిన సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతోనే విగ్రహ ఏర్పాటుకు నిర్ణయించినట్లు ఎర్ర శేఖర్ తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## మెడికల్ కోడింగ్‌పై కార్యశాల..

మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):



డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మెడికల్ కోడింగ్‌పై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగం, టీ ఎస్ కే సి , థాట్‌ఫ్లోస్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెడికల్ కోడింగ్, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కళాశాల, థాట్‌ఫ్లోస్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. వి. శ్రీనివాసులు, పాలమూరు విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి డా. ఎస్. విజయలక్ష్మి, డా. రుకియాభాను, టీ ఎస్ కే సి సమన్వయకర్త జె. విక్రమ్ కుమార్, శిక్షకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన..

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 6 (వార్తా వేదిక సూర్య):






సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు సూచించారు. సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా మహబూబ్‌నగర్‌లోని ఎన్‌టీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్ట్‌టైమ్ జాబ్, ఆన్‌లైన్ షాపింగ్, నకిలీ ఉద్యోగాలు, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా జరిగే మోసాలపై అధికారులు వివరించారు. గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయడం, ఓటీపీ , పిన్ , సీవీవ్ , బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.

సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ మాట్లాడుతూ.. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. పీపీటీ ద్వారా విద్యార్థులకు వివిధ సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, అనంతరం సైబర్ భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.

కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సైబర్ సిబ్బంది పాల్గొనగా సుమారు 300 మంది విద్యార్థులు హాజరయ్యారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 140
గురువారం
08 అక్టోబర్ 2026



నల్లగొండ

# కల్యాణలక్ష్మి దరఖాస్తులపై సంతకాలు..

## ప్రజల వద్దకే వెళ్లి సమస్యల పరిష్కారానికి స్పందించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 7 (వార్త వేదిక సూర్య ):**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్ ) స్పందించారు. చిన్నచింతకుంట మండలంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం ఉదయం నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమానికి హాజరైన ఆయనను కొందరు నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు కలిశారు.

కల్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులపై సంతకాలు చేయాల్సి ఉందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారిని కార్యాలయానికి రావాలని సూచించకుండా, కార్యక్రమం జరుగుతున్న ప్రదేశంలోనే దరఖాస్తులను పరిశీలించిన జీఎంఆర్ వెంటనే సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బల్ల ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోవడంతో తన కారు బానెట్‌పైనే దరఖాస్తులను ఉంచి సంతకాలు పూర్తి చేశారు. ప్రజలు తమ సమస్యలతో వచ్చినప్పుడు అందుబాటులో ఉండి స్పందించాలనే ఉద్దేశంతో అక్కడికక్కడే వారి పనిని పూర్తి చేయడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది. ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనే సమయంలోనూ ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను స్వీకరిస్తూ, సంబంధిత సమస్యలపై వెంటనే స్పందించడం ద్వారా ఎమ్మెల్యే తన పని తీరును కొనసాగిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.



# ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూల్ జిల్లాలో బుధవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో కలిసి ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం సీల్‌ను పరిశీలించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. గోదాం వద్ద భద్రతా సిబ్బంది నిరంతరం పటిష్ట నిఘా కొనసాగించాలని సూచించారు. గోదాం నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్‌తో పాటు గుర్తింపు పొందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్, బీఎస్పీ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి హబీబ్, విష్ణు, రామకృష్ణ, మొహమ్మద్ హుస్సేన్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారిణి రజినీబాయికి ఘనంగా నివాళులు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

తెలుగు రాష్ట్రాల్లో రంగస్థల కళాకారిణిగా చెరగని ముద్ర వేసుకున్న స్వర్గీయ రజినీ బాయికి కళాకారులు ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా నాటక సమాజాల సమైక్య ఆధ్వర్యంలో ఇటీవలే స్వర్గస్తురాలైన రంగస్థల కళాకారిణి, నంది అవార్డు గ్రహీత, నాట్య మయూరిగా ప్రసిద్ధి పొందిన రజనీబాయి స్వర్గస్తులైనందున వారి సంస్మరణ సభ నాగర్ కర్నూల్ పట్టణంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సీనియర్ కళాకారులు విచ్చేసి ఆమెతో తమకు గల అనుభవాలను పంచుకున్నారు. వారు మాట్లాడుతూ... నంద్యాలలో సురభి వంశంలో జన్మించిన రజినిబాయి నాలుగు దశాబ్దాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సుమారుగా 23 వేల ప్రదర్శనలు ఇచ్చారని, ఎందరో యువకళాకారులను ప్రోత్సహించారని కళకు తన వంతు సహకారాన్ని అందిస్తూ, చలనచిత్రాలకు ధీటుగా రంగస్థల రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత రజిని బాయికి దక్కుతుందని అన్నారు. సీనియర్ కళాకారులతో కాకుండా యువ నవ కళాకారుల సరసన కూడా నటిస్తూ వారిని కళపట్ల ఆకర్షితులను చేశారని వారు తెలియజేశారు. చంద్రమతి, చింతామణి, ద్రౌపది, సీత, రుక్మిణి, సత్యభామ వంటి స్త్రీ పాత్రలే కాకుండా రాముడు, కృష్ణుడు, అర్జునుడు వంటి పురుష పాత్రలను కూడా ధరించి ప్రేక్షకులను మెప్పించారని కళాకారులు తెలియజేశారు. వారి నటన చాతుర్యానికి గాను నంది పురస్కారంతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సత్కారాల ఎన్నో అందుకున్నారని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాటక సమాజం సమైక్య అధ్యక్షులు ఆర్. సత్యం, గౌరవ అధ్యక్షులు బి. నర్సింహారెడ్డి, డి.రాములు బాస వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు జీకే వెంకటేష్, కోశాధికారి రఘునందన్ తో పాటు పలు సంస్థల కళాకారులు పద్మాలయ ఆచార్య, కేశవాచారి, ముక్తావళి, శ్రీనివాసులు, ఉదయమ్మ , సంజీవ గౌడ్, వెంకటయ్య, వెంకటపతి, విజయకాంత్, మురళీధర్ రావు, సింహాచలం, సురేష్ బాబు, చెన్నకేశవులు, బాలస్వామి, తిరుపతయాచారి, సునందాచారి, యాదగిరి, రమేష్, శ్రీనివాసులు, రామేశ్వరయ్య చారి, ఇద్రిష్, రఘ లక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగ రైతులకు డీకార్టికేటర్ యంత్రం ఉపయోగకరం

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**

నాగర్ కర్నూలు జిల్లాలో అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేరుశనగ గింజల నుంచి పొట్టు తొలగించే డీకార్టికేటర్ యంత్రం ద్వారా నిర్వహిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం పరిశీలించారు. అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ యంత్రం పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యంత్రం ఏర్పాటు చేసిన ఉద్దేశ్యం, దాని పనితీరు, సామర్థ్యం, ఒకేసారి ఎంత పరిమాణంలో వేరుశనగను శుభ్రపరచి గింజలను వేరు చేయగలదు, రైతులకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారనే అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వేరుశనగ కాయల నుంచి పొట్టును తొలగించి, నాణ్యమైన గింజలను వేరు చేసే ప్రక్రియను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వేరుశనగ సాగులో పంట కోత అనంతరం గింజలను వేరు చేయడం, శుభ్రపరచడం వంటి పనులకు రైతులు గతంలో ఎక్కువ సమయం, శ్రమ వెచ్చించాల్సి వచ్చేదని, యాంత్రీకరణ ద్వారా ఈ ప్రక్రియను సులభతరం చేయవచ్చని, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఇటువంటి యంత్రాలు అందుబాటులో ఉండటం వల్ల పంట అనంతర పనుల్లో శ్రమ, సమయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ యంత్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా అవసరమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేరుశనగ సాగు చేసే రైతులకు యంత్రం ద్వారా అందించే సేవలపై గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ పనుల్లో ఆధునిక పద్ధతులను ప్రోత్సహించవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల సాగు నుంచి పంట అనంతర ప్రక్రియ వరకు రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీకరణ సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి తీసుకొచ్చే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం, అక్టోబర్-07: ( వార్త వేదిక సూర్య )**

2026--27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తిని కనీస మద్దతు ధర క్రింద విక్రయించేందుకు రైతులు పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై :**

2026--27 సీజన్‌లో ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్ల కోసం 8 జిన్నింగ్ మిల్లులను కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం, మద్దులపల్లి, మధిర, వైరా ప్రాంతాల్లోని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులు పత్తిని తీసుకువచ్చే ముందు తమకు సంబంధించిన కొనుగోలు కేంద్రం, జిన్నింగ్ మిల్లు వివరాలను ముందుగానే తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. నోటిఫై చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి కనీస మద్దతు ధర ప్రయోజనం పొందాలని తెలిపారు.

**తేమ శాతాన్ని ముందుగానే పరీక్షించుకోవాలి:**

పత్తిలో తేమ శాతం నాణ్యత, ధరపై ప్రభావం చూపుతున్నందున రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చే ముందు తేమ శాతాన్ని తప్పనిసరిగా పరీక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 129 రైతు వేదికల్లో మాయిశ్చర్ మీటర్ల ద్వారా పత్తిలో తేమ శాతాన్ని పరీక్షించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.

రైతులు తాము పండించిన పత్తిని సాధ్యమైనంత వరకు 8 శాతం లోపు తేమ ఉండేలా ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. 8 శాతానికి మించి తేమ ఉన్నప్పుడు ప్రతి అదనపు ఒక్క శాతం తేమకు రూ.86.67 చొప్పున ధరలో తగ్గింపు ఉంటుందని అధికారులు తెలిపారు. పత్తిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసుకుని తీసుకురావడం ద్వారా ధరలో కోతను నివారించవచ్చని అన్నారు.

**కౌలు రైతులు తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసుకోవాలి:**

కౌలు రైతులు సిసిఐ ద్వారా కనీస మద్దతు ధర క్రింద పత్తిని విక్రయించేందుకు అవసరమైన తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టెంపరరీ రిజిస్టరీ) ప్రక్రియను ముందుగానే పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయ అధికారి లేదా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

సిసిఐ ద్వారా పత్తి విక్రయించే సమయంలో రైతు ఆధార్ ధృవీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఆధార్ ఆథెంటికేషన్ చేయించుకోవాలని, వేలిముద్రలు సరిపోని సందర్భాల్లో ఐరిస్ స్కాన్, ముఖ ధృవీకరణ లేదా ఓటిపి విధానం ద్వారా ఆధార్ ధృవీకరణ చేసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఓటిపి విధానం వినియోగించాలంటే ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం అయి ఉండాలని సూచించారు.



# పశువులు, గొర్రె మేకలకు రక్త పరీక్షలు..

## పైలెట్ ప్రాజెక్టుగా మహబూబ్‌నగర్ జిల్లా

**మిడ్జిల్, అక్టోబర్ 7 (వార్తా వేదిక సూర్య):**

పశువులు, గొర్రె మేకలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఇందులో భాగంగా మిడ్జిల్ మండలంలో పశువులకు రక్త పరీక్షలు, గొర్రె మేకలకు పేడ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

మండల పశువైద్యాధికారి డాక్టర్ శివరాజ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి జేవీవో సబ్‌సెంటర్ నుంచి రక్త నమూనాలను సేకరించి టీజీ పశు యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరీక్షలకు పంపిస్తున్నారు. పరీక్షల ఆధారంగా మూగజీవాలకు అవసరమైన చికిత్స అందించనున్నారు.

వివిధ రోగాలతో బాధపడుతున్న పశువులు, గొర్రెలు, మేకలకు పరీక్షలు చేయించుకోవాలని మండల పశువైద్యాధికారి రైతులకు సూచించారు.

# ఉత్పత్తి కేంద్రాలను పరిశీలన

## జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 07 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగర్‌కర్నూల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, పెట్రోల్ బంక్, గొర్రెల పెంపకం యూనిట్, వేరు సెనుగా గానుగ నూనె ఉత్పత్తి కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా గొర్రెల పెంపకం యూనిట్,లోని గొర్రెల ఆరోగ్య పరిస్థితి, వయస్సు, పెంపక విధానం, దాణా, సంరక్షణ చర్యలపై అధికారులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గొర్రెల సంఖ్య, కొనుగోలు చేసిన ప్రదేశం, గొర్రె పిల్లలను చిన్న వయస్సు నుంచే పెంపకం కేంద్రానికి తీసుకువచ్చి, వాటి పెరుగుదల కోసం చేపడుతున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. గొర్రె పిల్లల సంరక్షణ, మేత, దాణా, ఆరోగ్య పరిరక్షణ, బరువు పెరుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే విధానంపై, పూర్తి ఎదుగుదలకు పట్టే కాలం, వ్యాధుల నివారణ చర్యలు, మార్కెట్ లాభాలు, నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రస్తుతం షెడ్డులో సుమారు 5--6 నెలల వయస్సు గల గొర్రె పిల్లలు ఉన్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మరో 1--2 నెలల్లో అవి 28--30 కిలోల బరువుకు చేరుకునే అవకాశం ఉందని, అనంతరం మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విక్రయానికి సిద్ధం చేస్తామని, గొర్రెలకు అవసరమైన దాణాను తయారు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. దాణా నాణ్యత, పరిమాణంతో పాటు గొర్రెల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పశువైద్య అధికారుల సమన్వయంతో అవసరమైన టీకాలను నిర్ణీత సమయంలో అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో గొర్రెల పెంపకానికి మంచి అవకాశాలు ఉన్నందున సహకార సంఘాల కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమర్థవంతమైన విధానాలను అమలు చేసి, గొర్రెల పెంపకందారులకు మెరుగైన ప్రయోజనాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం వనపట్ల శివారులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాాజా) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ఇంకా చేపట్టాల్సిన పనులు, వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

పెట్రోల్ బంక్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

అనంతరం తెలకపల్లి మండలం చిన్నముద్దునూరు గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గానుగ నూనె ఉత్పత్తి, అమ్మకం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గానుగ నూనె తయారీ ప్రక్రియ, ఉత్పత్తి పరిమాణం, నాణ్యత, మార్కెటింగ్ విధానం, విక్రయాలు తదితర అంశాలపై నిర్వాహకులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గానుగ నూనె ఉత్పత్తి, మార్కెటింగ్ ద్వారా సహకార సంఘానికి, రైతులకు కలుగుతున్న ప్రయోజనాలపై కూడా వివరాలు సేకరించారు. ఉత్పత్తి నాణ్యతను కొనసాగిస్తూ మార్కెటింగ్‌ను మరింత విస్తరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 140
గురువారం
08 అక్టోబర్ 2026



# ధనుష్ రాజకీయ రంగప్రవేశం.. పార్టీ పేరు ఇదేనా?

తమిళ సినీ పరిశ్రమలో మరో స్టార్ హీరో రాజకీయ రంగప్రవేశానికి సిద్ధమవుతున్నారనే ప్రచారం జోరందుకుంది. ప్రముఖ

అభిమాన సంఘాలపై ప్రత్యేక దృష్టి

ధనుష్ రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం గత కొంతకాలంగా కొనసాగుతోంది. ఆయన అభిమాన సంఘాలు కూడా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నాయి. తాజాగా అభిమాన సంఘాల కోసం ప్రత్యేక పతాకాన్ని రూపొందించినట్లు సమాచారం. దీంతో రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఊహాగానాలు మరింత పెరిగాయి. పార్టీ జెండా, విధివిధానాలు, రాజకీయ లక్ష్యాలపై

కథానాయకుడు ధనుష్ త్వరలో సొంత రాజకీయ పార్టీ ఏర్పాటు చేయనున్నట్లు తమిళ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే అభిమాన సంఘాల ద్వారా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

పార్టీ పేరుపై ఆసక్తికర ప్రచారం

ధనుష్ తన రాజకీయ పార్టీకి 'తమిళగ ఎళుచ్చి కళగం' అనే పేరును ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పేరుతో పార్టీని ఎన్నికల సంఘం వద్ద నమోదు చేయించినట్లు కూడా తమిళ రాజకీయ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ధనుష్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో పార్టీ పేరు, నమోదు అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

ధనుష్ త్వరలోనే స్వయంగా ప్రకటన చేసే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. తమిళ రాజకీయాల్లో మరో సినీ హీరో తమిళనాడులో సినీ హీరోలు రాజకీయాల్లోకి రావడానికి ముందు అభిమాన సంఘాలను బలమైన వ్యవస్థగా మార్చుకోవడం ఆనవాయితీగా కనిపిస్తుంది. ధనుష్ కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారా? అనే చర్చ మొదలైంది. ఇప్పటికే రజనీకాంత్, కమల్‌హాసన్, విజయ్ వంటి సినీ ప్రముఖులు రాజకీయాలతో ముడిపడి ఉన్న నేపథ్యంలో ధనుష్ కూడా రాజకీయ బరిలోకి దిగితే తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారే అవకాశం ఉంది.అయితే తన రాజకీయ భవిష్యత్తుపై ధనుష్ స్వయంగా ప్రకటన చేసే వర కు దీనిని ప్రచారంగానే చూడాల్సి ఉంటుంది.

# ట్రోలింగ్‌పై రష్మిక ఘాటు సమాధానం

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రం 'రణబాలి'పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. దసరా కానుకగా అక్టోబరు 16న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో ప్రమోషన్లలో రష్మిక చలాకీగా వ్యవహరిస్తున్న తీరుపై సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. కొందరు నెటిజన్లు ఆమెను 'ఓవరాక్షన్', 'క్రింజ్' అంటూ విమర్శిస్తున్నారు.

నా స్వభావం మార్చుకోను

ప్రమోషన్ కార్యక్రమాల్లో రష్మిక ఉత్సాహంగా కనిపిస్తూ తోటి నటీనటులతో సరదాగా మాట్లాడటం, నవ్వుతూ సందడి చేయడం చేస్తుంటారు. ఇదే విషయంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమెకు ప్రశ్న ఎదురైంది. దీనిపై రష్మిక మాట్లాడుతూ.. తాను ఎక్కడికి వెళ్లినా అక్కడి వాతావరణం సానుకూలంగా, ఆహ్లాదకరంగా ఉండాలని కోరుకుంటానని తెలిపారు. అందరితో సరదాగా ఉండటం, నవ్వుతూ మాట్లాడటం తన సహజ స్వభావమని చెప్పారు.

అందరినీ మెప్పించడం సాధ్యం కాదు

తన సహజ ప్రవర్తనను కొందరు 'అతి'గా భావించినంత మాత్రాన వ్యక్తిత్వాన్ని మార్చుకునే ఉద్దేశం లేదని రష్మిక స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరినీ మెప్పించడం ఎవరి వల్లా కాదని, తాను ఎలా ఉండాలనుకుంటున్నానో అలాగే ఉంటానని చెప్పారు. ఇతరుల కోసం తన అసలైన వ్యక్తిత్వాన్ని దాచుకోవాల్సిన అవసరం లేదని, ముసుగు వేసుకుని జీవించడం తనకు ఇష్టం లేదని పేర్కొన్నారు. తన చుట్టూ ఉన్నవారిని సంతోషంగా ఉంచడం తనకు ఇష్టమని, తన సహజమైన ప్రవర్తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయులను ఆనందంగా ఉంచుతుందని తెలిపారు.

'రణబాలి'పై పెరుగుతున్న ఆసక్తి

సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శల కోసం తన సహజత్వాన్ని వదులుకునే ప్రసక్తే లేదని రష్మిక తేల్చిచెప్పారు. విమర్శలకు నేరుగా ఘాటైన వ్యాఖ్యలు చేయకుండా తన వ్యక్తిత్వంపై స్పష్టతనిచ్చిన ఆమె సమాధానం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరోవైపు 'రణబాలి' ప్రచారంలో సినిమా కథ, యాక్షన్ సన్నివేశాలు, పీరియాడిక్ నేపథ్యం కంటే విజయ్ దేవరకొండ--రష్మికల వ్యక్తిగత బంధానికి సంబంధించిన ప్రశ్నలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సినిమా విడుదలపై ఆసక్తితో పాటు వీరిద్దరి కాంబినేషన్‌పై కూడా చర్చ కొనసాగుతోంది.






# 'హైకూ' తెలుగు ట్రైలర్ విడుదల..

## ఆకట్టుకుంటున్న లవ్ స్టోరీ

తమిళ దర్శకుడు యువరాజ్ చిన్నసామి తెరకెక్కించిన క్యూట్ రొమాంటిక్ కామెడీ చిత్రం 'హైకూ'. ఈ సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్ తాజాగా విడుదలైంది. ట్రైలర్‌ను చూస్తుంటే.. అనుకోకుండా ఓ యువకుడు మహిళా కాలేజీలో చేరడం, అక్కడ అతడికి ఎదురయ్యే సరదా పరిణామాలు ఆసక్తికరంగా కనిపిస్తున్నాయి. అనంతరం ఇద్దరు అమ్మాయిల మధ్య చిక్కుకునే హీరో ప్రేమకథతో ట్రయాంగిల్ లవ్ ట్రాక్ ఆకట్టుకునేలా ఉంది.

కాలేజీ నేపథ్యంలో ప్రేమకథ కాలేజీలో చేరిన హీరో అక్కడ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు? ఇద్దరు అమ్మాయిలతో అతడి పరిచయం ఎలా ప్రేమకథగా మారింది? అనే అంశాలతో ట్రైలర్‌ను వినోదాత్మకంగా రూపొందించారు. రొమాన్స్, కామెడీతో పాటు హీరో ఎదుర్కొనే ఇబ్బందులను కూడా ఆసక్తికరంగా చూపించారు. దీంతో యువతను ఆకట్టుకునే ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా సినిమా ఉండబోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అక్టోబరు 23న విడుదల'కోర్ట్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన శ్రీదేవి అప్పల ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించారు. హీరో ఏగన్, ఫెమినా జార్జ్ జంట తెరపై ఫ్రెష్‌గా కనిపిస్తోంది. సిద్ధు కుమార్ అందించిన సంగీతం, ప్రియేష్ గురుస్వామి సినిమాటో గ్రఫీ ట్రైలర్‌లో ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి. విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డా. డి. అరులా నందు, మాథెవో అరులానందు నిర్మిం చిన ఈ చిత్రం 2026 అక్టోబరు 23న ప్రేక్షకులముందుకు రానుంది.

# 'జైలర్ 2' సెన్సార్ పూర్తి.. రన్‌టైమ్ ఎంతంటే?

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' విడుదలకు సిద్ధమవుతోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబరు 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'యూ/ఏ 16 ప్లస్' సర్టిఫికేట్ జారీ చేసినట్లు సమాచారం.

**165 నిమిషాల రన్‌టైమ్**

సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సెన్సార్ వివరాల ప్రకారం 'జైలర్ 2' నిడివి 165 నిమిషాల 18 సెకన్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. అంటే దాదాపు 2 గంటల 45 నిమిషాల నిడివితో సినిమా ఉండనుంది. 2023లో వచ్చిన 'జైలర్' రన్‌టైమ్ సుమారు 168 నిమిషాలు కాగా.. దానితో పోలిస్తే సీక్వెల్ నిడివి దాదాపు మూడు నిమిషాలు తక్కువగా ఉంది. అయితే సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న సెన్సార్ వివరాలపై అధికారిక ధ్రువీకరణ రావాల్సి ఉంది.




**భారీ తారాగణంతో సీక్వెల్**

సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రజనీకాంత్ మరోసారి ముత్తువేల్ పాండియన్ పాత్రలో కనిపించనున్నారు. తొలి భాగం ఘన విజయం సాధించడంతో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎస్.జే. సూర్య, విద్యాబాలన్, సూరజ్ వెంజారమూడు, మిథున్ చక్రవర్తి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ కూడా ఈ చిత్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు.

**రిలీజ్‌కు సిద్ధమవుతున్న టీమ్**

ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం, నేపథ్య సంగీతం కూడా చిత్రానికి ప్రధాన బలంగా నిలవనున్నాయి. సెన్సార్ ప్రక్రియ పూర్తవడంతో చిత్రబృందం ఇప్పుడు అక్టోబరు 15న విడుదలకు సంబంధించిన ఏర్పాట్లలో బిజీగా ఉంది.

# 'రామాయణ' ప్రచారం ఎక్కడ?..

## విడుదలకు ముందే కొత్త వ్యూహం

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రాల్లో 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' ఒకటి.



నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మహాకావ్య చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అయితే విడుదలకు సమయం దగ్గరపడుతున్నా.. ఈ స్థాయికి తగ్గట్టుగా ప్రచార కార్యక్రమాలు పెద్దగా ప్రారంభం కాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**ఆలస్యానికి కారణం వ్యూహమేనా?**

సాధారణంగా భారీ బడ్జెట్ చిత్రాలకు విడుదలకు చాలా వారాల ముందే ప్రచారాన్ని ముమ్మరం చేస్తారు. టీజర్లు, పాటలు, ట్రైలర్, ప్రత్యేక కార్యక్రమాలతో సినిమాపై ఆసక్తిని పెంచుతారు. కానీ 'రామాయణ' విషయంలో ఇప్పటివరకు పెద్దగా ప్రచారం కనిపించకపోవడంతో చిత్రబృందం ప్రత్యేక వ్యూహాన్ని అనుసరిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. త్వరలోనే ట్రైలర్, పాటలు, భారీ ప్రచార కార్యక్రమాలను వరుసగా నిర్వహించి ఒక్కసారిగా అంచనాలను మరింత పెంచాలని మేకర్స్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**అంతర్జాతీయ మార్కెట్‌పై ఫోకస్**

'రామాయణ'ను అంతర్జాతీయ స్థాయిలో భారీ దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం భావిస్తోంది. ఐమ్యాక్స్, ప్రీమియం లార్జ్ ఫార్మాట్ వంటి భారీ తెరలపై సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే నవంబరులో 'గాడ్జిల్లా మైనస్ జీరో' కూడా విడుదల కానుండటంతో విదేశీ మార్కెట్లలో ప్రీమియం తెరల కోసం పోటీ ఏర్పడే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా పరిమిత సంఖ్యలో ఉండే ఐమ్యాక్స్ తెరల కేటాయింపుపై రెండు భారీ చిత్రాల విడుదల ప్రభావం చూపే అవకాశం ఉంది.

**నవంబరు 5కు ముందే విడుదల?**

ఈ నేపథ్యంలో కొన్ని అంతర్జాతీయ మార్కెట్లలో 'రామాయణ' విడుదలను నవంబరు 5కు ముందుకు తీసుకురావాలనే యోచనలో చిత్రబృందం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా చేయడం ద్వారా 'గాడ్జిల్లా మైనస్ జీరో'తో నేరుగా పోటీ పడే పరిస్థితిని కొంతవరకు నివారించవచ్చనే అంచనాలు ఉన్నాయి. అయితే విడుదల తేదీ మార్పుపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రచారాన్ని ఎప్పుడు మొదలు పెడతారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# కొత్త దర్శకులకే శ్రీ విష్ణు ఓటు.. కారణం ఇదేనట!

విభిన్న కథలను ఎంచుకుంటూ మినిమం గ్యారెంటీ హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీ విష్ణు.. ప్రస్తుతం 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. అక్టోబరు 9న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ విష్ణు తన సినిమా ఎంపిక, షూటింగ్ అనుభవాలు, వ్యక్తిగత స్వభావం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించాడు.

**అడవిలో 30 నిమిషాలు నడిచి..**

'కామ్రేడ్ కళ్యాణ్' విభిన్నమైన అడవి నేపథ్యంతో సాగే హిలేరియస్ ఎంటర్‌టైనర్ అని శ్రీ విష్ణు చెప్పాడు. ఇలాంటి నేపథ్యంతో కామెడీని పండించడం అరుదని, కథ వినగానే నచ్చడంతో వెంటనే సినిమాకు అంగీకరించినట్లు వెల్లడించాడు. సినిమాకు సహజత్వం తీసుకురావాలనే ఉద్దేశంతో ఎక్కువగా నిజమైన ప్రదేశాల్లోనే చిత్రీకరణ జరిపినట్లు తెలిపాడు.

అడవిలోకి వాహనాలు, కారవాన్లు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో ప్రతిరోజూ దాదాపు 30 నిమిషాల పాటు నడుచుకుంటూ షూటింగ్ ప్రదేశానికి వెళ్లాల్సి వచ్చేదని గుర్తుచేసుకున్నాడు. రోజూ అడవిలో నడవడం, అక్కడే షూటింగ్ చేయడం శారీరకంగా అలసటకు గురిచేసిందని



చెప్పాడు.

**కొత్త దర్శకులతో ఎందుకు?**

తన కెరీర్‌లో ఎక్కువగా కొత్త దర్శకులతోనే సినిమాలు చేయడానికి కారణం కూడా శ్రీ విష్ణు వివరించాడు. పెద్ద దర్శకులతో సినిమా చేస్తే ఒక రకమైన భద్రత ఉంటుందని, అయితే వారికి ఇప్పటికే ప్రత్యేకమైన ఇమేజ్ ఉండటంతో ప్రేక్షకులు సినిమా ఎలా ఉండబోతుందో ముందుగానే కొంత అంచనా వేసే అవకాశం ఉంటుందని అన్నాడు.

అదే కొత్త దర్శకులతో పనిచేసినప్పుడు కథ ఎలా ఉంటుంది? దర్శకుడు ఎలాంటి కొత్త ప్రయత్నం చేయబోతున్నాడు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో ఉంటుందని చెప్పాడు. కొత్త ఆలోచనలతో వచ్చే దర్శకులకు అవకాశం ఇవ్వడానికి తాను ఎప్పుడూ ఇష్టపడతానని వెల్లడించాడు.

**రిజర్వ్‌డ్‌గా ఉంటానంటూ..**

సినిమా సెట్స్‌లో హీరోయిన్లు, ఇతర సహనటులతో శ్రీ విష్ణు ఎక్కువగా మాట్లాడరనే వ్యాఖ్యలపైనా స్పందించాడు. తాను మొదటి నుంచే కొంత రిజర్వ్‌డ్‌గా ఉంటానని చెప్పాడు. అందుకే సినిమా ప్రారంభమైనప్పుడే హీరోయిన్లు, ఇతర నటీనటులకు తన స్వభావం గురించి ముందుగానే చెబుతానని వెల్లడించాడు. తాను ఎక్కువగా మాట్లాడక పోవడాన్ని ఎవరూ తన ఆటిట్యూడ్‌గా భావించకూడదనే ఉద్దేశంతోనే ముందుగా తన గురించి చెప్పి అందరినీ సౌకర్యంగా ఉండేలా చేస్తానని నవ్వుతూ వివరించాడు.

ఖాళీ సమయం దొరికితే సినిమాలు చూడటానికి ఎక్కువగా ఇష్టపడతానని శ్రీ విష్ణు తెలిపాడు. ఇటీవల విడుదలైన 'ఇరుముడి' తనకు బాగా నచ్చిందని వెల్లడించాడు. పార్టీలకు, ఫంక్షన్లకు దూరంగా ఉంటూ వ్యక్తిగత జీవితాన్ని ప్రైవేట్‌గా ఉంచుకునే శ్రీ విష్ణు.. ప్రస్తుతం 'కామ్రేడ్ కళ్యాణ్'తో మరోసారి తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and Printed at **SURYA DIGITAL PRINTERS,** H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com